Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 03 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 18 జూన్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.





# సేవలరంగం అభివృద్ధితో ఆర్థిక సుస్థిరత

## గ్రామస్థాయిలో కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు

## 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయండి

## ప్రధాన నగరాల్లో ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించండి

## ప్రణాళిక శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు చేసిందని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు.**

**అమరావతి:** రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే అంశంపై డేటా అనలిటిక్స్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామస్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్రస్థాయిలో పోటీతత్వం పెరుగుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు చేయడంతో పాటు.. పనితీరును మెరుగుపరుచుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రణాళిక శాఖపై రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సీఎస్ విజయానంద్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు చేసిందని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై అధికారులు అంచనాలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర విజన్ అ2047ని పకడ్బందీగా అమలు చేయడం కోసం సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ఎ÷-లాన్ అమలు కోసం యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించాలని సీఎం నిర్ణయించారు. 48 నెలల పాటు పనిచేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్కరి చొప్పున యంగ్ ప్రొఫెషనల్స్‌ని నియమించాలని అధికారులకు సూచించారు. ఏపీవ్యాప్తంగా 175 మంది యంగ్ ప్రొఫెషనల్స్ నియామకానికి అనుమ తిస్తూ సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు.

## బాబు సొంత నియోజకవర్గంలోనే సైకోల అరాచకం



అమరావతి:చంద్రబాబు సొంత నియోజకవర్గంలో మహిళపై పచ్చ సైకోల అరాచకంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు.. రాష్ట్రంలో మహిళలకు మీరు కల్పిస్తున్న రక్షణ ఇదేనా? అంటూ ప్రశ్నించారు. కుప్పంలో మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు ఇది నిదర్శనం అంటూ ధ్వజమెత్తారు.. 'మీ పాలనలో మహిళలకు లభిస్తున్న ఆత్మగౌరవం ఇదేనా?. సాక్షాత్తూ మీరు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి, హింసిస్తున్న ఘటన, మీ దుర్మార్గపు పరిపాలన ఫలితమే. తిమ్మరాయప్ప అనే కూలీ అప్పు చెల్లించలేదనే కారణంతో అతని భార్య శిరీషను మీ పార్టీ కార్యకర్త చెట్టుకు కట్టేసి, హింసించాడు. ఆమె బిడ్డలు రోదిస్తున్నా సరే కనికరం చూపలేదు, విడిచిపెట్టలేదు.

చంద్రబాబు.., మీ హయాంలో జరిగిన అనేక క్రూరమైన ఘటనల్లో ఇదొకటి. పొలిటికల్ గవర్నెన్స్, రెడ్‌బుక్ పేరిట మీరు నెలకొల్పిన దుష్ట సంప్రదాయం లో భాగంగా మీరు, మీ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా చెలరేగిపోయి చేస్తున్న దుర్మార్గాలకు మహిళలు, యువతులు, బాలికలు ఇలా ఎందరో బలైపోతున్నారు. ఈ ఘటనతోపాటు, ఏడాదికాలంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరిగిన అన్యాయాలు, అఘాయిత్యాలను సీరియస్‌గా తీసుకోవాలని, చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## సొంత నియోజకవర్గంలోనే మహిళలకు రక్షణ లేదు



ఆడపిల్లల జోలికి సవ్తే అదే ఆఖరు రోజని బాబు అనలేదా

మరి శాంతిభద్రతలు ఏమయ్యాయో చెప్పాలి: రోజా

2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

- ఒకేరోజు 600మంది ఫోన్ల ట్యాప్
- నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్
- జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు
- మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు




2లో..

## ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి

- ఆపరేషన్‌లో ఆదివాసీలే హతమవుతున్నారు
- ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం
- మావోలతో వెంటనే శాంతి చర్చలు జరపాలి
- ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాలో మేధావుల పిలుపు



2లో..

## రేణిగుంట ఎయిర్‌పోర్టుకు శ్రీవారి పేరు



తిరుమల: రేణిగుంట ఎయిర్‌పోర్టుకు శ్రీవారి పేరు పెట్టాలని ధర్మకర్తల మండలి ప్రతిపాదించిందని, పేరు మార్పుపై ఏవియేషన్ సంస్థకు లేఖ రాయాలని నిర్ణయించినట్టు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) ధర్మకర్తల మండలి అత్యవసర భేటీ ముగిసింది. అనంతరం సమావేశం వివరాలను బీఆర్ నాయుడు మీడియాకు వివరించారు. "బెంగళూరులో శ్రీవారి ఆలయం నిర్మించాలని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కోరారు. ప్రస్తుతం బెంగళూరులో ఉన్న శ్రీవారి ఆలయం చిన్నగా ఉంది. పెద్ద ఆలయం నిర్మించాలని డీకే కోరారు. స్థలం కేటాయించగానే ఆలయం నిర్మించాలని నిర్ణయం తీసుకున్నాం.తితిదేకు 100 విద్యుత్ బస్సులు కేటాయిస్తామని కేంద్రమంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారు. తితిదే ఉచిత ఎలక్ట్రిక్ బస్సుల వల్ల తిరుమలలో భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. తిరుపతిలో సీఎస్ఐఆర్ పెద్ద ల్యాబ్ ఏర్పాటు కానుంది. ల్యాబ్ నిర్మాణానికి స్థలం లీజు పద్ధతిలో కేటాయించాలని నిర్ణయించాం. ఈ ల్యాబ్ ద్వారా నెయ్యి, నీరు, పప్పుధాన్యాల నాణ్యతను అధికారులు పరిశీలిస్తారు. సమరసత్తా ఫౌండేషన్ సహకారంతో అర్చక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నాం. తితిదేకి చెందిన ఏడు పాఠశాలల్లో దాదాపు 1600 మంది విద్యార్థులకు మానవీయ విలువలు, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇస్తాం. తితిదే విద్యాసంస్థల్లో విద్యార్థులకు సనాతన ధర్మం, తెలుగు సాంస్కృతిక వైభవంపై శిక్షణ ఇవ్వడానికి మన వారసత్వం పేరుతో కార్యక్రమం చేపడుతున్నాం. వరలక్ష్మీ వ్రతం పర్వదినాన సౌభాగ్యం పేరుతో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి" అని తితిదే ఛైర్మన్ తెలిపారు. ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు ఈ భేటీకి హాజరయ్యారు

**రేణిగుంట ఎయిర్‌పోర్టుకు శ్రీవారి పేరు పెట్టాలని ధర్మకర్తల మండలి ప్రతిపాదించిందని, పేరు మార్పుపై ఏవియేషన్ సంస్థకు లేఖ రాయాలని నిర్ణయించినట్టు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.**

# ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలి



హైదరాబాద్: ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని భారాస నేత దాసోజు శ్రావణ్ విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న సినీ నటుడు, దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే.. ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమనమేనని శాశ్వత పరిష్కారం కాదన్నారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి లోబడి ఉందన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా .. నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని నటుడు ఆర్ నారాయణ మూర్తి ఫైర్ అయ్యారు పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. హైదరాబాద్ ధర్నా చౌక్ లో శాంతి చర్చల కమిటీ మహా ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యమని అన్నారు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ . ఇది యుద్ధ సమయం కాదు.. చర్చలతోనే పరిష్కరించుకోవాలని మాస్కో సైప్రస్ లో అన్న మోదీ మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా

చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. మావోయిస్టులైన భారత పౌరులను చంపుతున్న మోదీ,అమిత్ షా... వీళ్లేం హిందువలని ప్రశ్నించారు. ఇదేనా రామ రాజ్యం అంటే? ఆపరేషన్ కగార్ ను తక్షణమే ఆపేసి శాంతి చర్చలు జరపాలని అన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు ప్రొఫెసర్ హరగోపాల్. శాంతి చర్చలే అభివృద్ధికి మార్గం అవుతుందన్నారు. హై సందర్భంగా మాట్లాడిన ఆయన చర్చలతో మావోయిస్టుల సమస్యకు పరిష్కారమని అన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే ఆపడం లేదని విమర్శించారు. చర్చలతోనే మావోయిస్టు సమస్య పరిష్కారమని హరగోపాల్ అన్నారు..

## సొంత నియోజకవర్గంలోనే మహిళలకు రక్షణ లేదు



తిరుపతి:కుప్పం ఘటన తీవ్ర కలకలం రేపింది.. అయితే, కుప్పం ఘటన చాలా బాధాకరం అని మాజీ మంత్రి ఆర్కే రోజా ఆవేదన వ్యక్తం చేశారు.. సీఎం చంద్రబాబు నియోజకవర్గంలోనే మహిళపై ఇలాంటి దాడులు జరిగితే రాష్ట్రంలో మహిళల భద్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతిరోజు మహిళలపై.. చిన్నారులపై దాడులు, అత్యాచారాలు చేయడం.. చెట్టుకు కట్టేసి కొట్టడం జరుగుతున్నాయి.. ఇన్ని దారుణాలు దేశంలో ఇంకే రాష్ట్రంలో అయినా జరిగాయా?? అని ప్రశ్నించారు.. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివర రోజు అన్న సీఎం చంద్రబాబు ఇప్పుడేం సమాధానం చెబుతాడని నిలదీశారు. నీ సొంత నియోజకవర్గంలోనే మహిళను చెట్టుకు కట్టేసి కొడుతుంటే మీరేం చర్యలు తీసుకున్నారు.. అని సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నేత ఆ మహిళను చెట్టుకు కట్టేసి కొట్టాడు.. ఆ తెలుగుదేశం పార్టీకి నేతకు అంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చింది చంద్రబాబు అన్నా.. హోమ్ మంత్రి అన్నా.. వారి పార్టీ కార్యకర్తలకే భయం లేదని విమర్శించారు.. ఎంత హింస చేస్తే అంత మంచి పదవి అని.. లోకేష్ చెప్పడంతో అంతా రెచ్చిపోతున్నారని ఆరోపించారు. అనంతపురంలో 14 మంది టీడీపీ నేతలు 14 ఏళ్ల అమ్మాయిని రేప్ చేస్తే ఎవరు పట్టించుకోలేదు? కనీసం పరిటాల సునీత ఆ అమ్మాయి పరామర్శించలేదు.. కుప్పంలో కూడా మహిళలు ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదు.. హోం మంత్రికి ఎంత అహంకారం ఉంటే బాధితురాలిని వీడియో కాల్ ద్వారా పరామర్శిస్తుందని ÷ర్ అయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత.. ఇలా మొత్తం ప్రభుత్వం ఫెయిల్యూర్ అని రోజా మండిపడ్డారు..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు




హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

**హైదరాబాద్:** గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

## 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం



**మెదక్:** బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేందప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇదిలావుంటే కవిత పర్యటనకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డిలు దూరంగా ఉన్నారు.

## తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా

హైదరాబాద్:పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుపడాలి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజాసింగ్ పునరుద్ఘాటించారు. తానెప్పుడూ వ్యక్తిగత లబ్ది లేదా పదవుల కోసం పని చేయలేదని స్పష్టం చేశారు. తన కృషి ఎప్పుడూ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ ఆదర్శాలను అంకితభావంతో పనిచేయడంపైనే తాను దృష్టి పెట్టానని అన్నారు.

కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. పార్టీలో అందరికీ తగిన గౌరవాన్ని ఇస్తూ, ఈ విషయంపై తాను నేరుగా స్పందించాలనుకుంటున్నానని తెలిపారు. తన ఉద్దేశ్యం ఎప్పుడూ సరళంగా, నిష్కల్మషంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనను రాజాసింగ్ విడుదల చేశారు. అయితే, తెలంగాణలోని అన్ని 119 నియోజకవర్గాల్లో ఎలా విజయం సాధించడానికి బదులుగా, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, తనను విడదీసి, అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినప్పటికీ తాను పార్టీకి అంకితమైన,

నిస్వార్థ సేవ చేశానని రాజాసింగ్ చెప్పారు. పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభమని రాజాసింగ్ ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డానని గుర్తుచేశారు. ఈ రోజు తాను తన కోసం కాకుండా, పార్టీ ఐక్యతకు, అదే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న లక్షలాది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవటం కోసం మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. కిషన్‌రెడ్డి తమకు కొంత సమయం కేటాయించాలని కోరారు. తాను, పార్టీ సహచరులు మీతో వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పార్టీని విభజించడానికి కాదని, ఐక్యతను తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ నిజమైన లక్ష్యాన్ని మనం మరచిపోకూడదని చెప్పారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అవసరమని అన్నారు. వ్యక్తిగత విభేదాలను విడిచిపెట్టి, ఐక్యంగా పని చేద్దామని రాజాసింగ్ కోరారు.

## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్



**జయశంకర్ భూపాలపల్లి:** రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు. ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్

## ప్రధాన కార్యాలయం పేరుతో అక్రమ వసూళ్లు....నిజమేనా? ..

**ఉదయం దేవాదాయశాఖ రాష్ట్ర ప్రతినిధి.**

ఏపీ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయం పేరుతో అక్రమ వసూళ్లకు తెరలేపినట్లు విశ్వాసనీయ సమాచారం. మహానంది దేవస్థానంలో పనిచేసే ఏజెన్సీ ఉద్యోగుల నుండి కాంట్రాక్టర్ ఒకరు అక్రమ వసూళ్ల దందా చేపట్టినట్లు తెలుస్తుంది. ఇటీవల మహానంది దేవస్థానంలో పనిచేస్తున్న ఏజెన్సీ ఉద్యోగులకు గత మూడు నెలల నుంచి విడుదల కావాల్సిన పాత బకాయిలు కొన్ని కారణాలవల్ల చెల్లింపులు ఆగిపోయాయి. మే నెల చివరి వారంలో ఫిబ్రవరి, మార్చి రెండు నెలలకు సంబంధించి మరియు జూన్ మొదటి వారంలో మే నెల కు సంబంధించి మహానంది దేవస్థానం అధికారులు తీసుకున్న చర్యలతో బకాయిలను చెల్లింపులు సంబంధిత ఏజెన్సీ కి బకాయిలను దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బదిలీ చేశారు. అయితే ఇక్కడ త్రికాసు మొదలైనట్లు తెలుస్తుంది. చట్ట ప్రకారం 3% ఏజెన్సీ నిర్వాహకులు కమిషన్ రూపంలో తీసుకోవడంతో పాటు పీఎఫ్ మరియు ఇతర చెల్లింపులు పోను ఏజెన్సీ సిబ్బందికి మిగతా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. ఇవి అన్ని పోయినా కూడా మీ యొక్క ఏజెన్సీ 6 నెలలకు ఒకసారి రెన్యువల్ చేయాలంటే రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యాలయంలో ముడుపులు చెల్లించాల్సి ఉంటుందని వాటి అన్నింటిని ఏజెన్సీ సిబ్బంది భరించాలని ఏజెన్సీ నిర్వాహకులు కుండ బద్దలు కొట్టి చెప్పినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఏజెన్సీ కాంట్రాక్టర్ ఏజెన్సీ సిబ్బందికి సక్రమంగా చెల్లించాల్సిన మొత్తం అక్రమంగా దేవాదాయ శాఖ నుండి కానీ, ఏజెన్సీ సిబ్బంది నుండి కానీ ఎలాంటి అనుమతులు లేకుండా వారి జీతాల్లో ముడుపుల పేరుతో కోత విధించి వారి జీతభత్యాలు ఏజెన్సీ సిబ్బంది ఖాతాల్లోకి జమ చేశారు అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది. దాదాపు 82 మంది ఏజెన్సీ సిబ్బంది మహానంది



దేవస్థానంలో పనిచేస్తున్నట్లు సమాచారం. ఫిబ్రవరి మాసం మధ్యలో కొత్తగా చేరిన కొంతమంది వారి 15 రోజుల జీతభత్యాలు మాయమైనట్లు తెలుస్తుంది. నెలకు 30 వేల రూపాయలు ఏజెన్సీ సిబ్బంది జీతాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం పేరుతో దందా కుశ్రీకారం చుట్టడం పలు విమర్శలకు తావిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతోపాటు ఇటీవల మహానంది దేవస్థానంలో గోవులకు పశుగ్రాసం విక్రయశాల వద్ద భక్తుల నుండి ఏజెన్సీ సిబ్బంది ఒకరు డబ్బులు తీసుకొని రసీదు ఇవ్వకుండా గోవులకు పశుగ్రాసం విక్రయించారని ఆరోపణలు వినవస్తున్నాయి. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ప్రచారం. ఏజెన్సీ ఉద్యోగులకు రావాల్సిన జీతభత్యాల్లో ఏజెన్సీ నిర్వాహకులు కోత విధించి చెల్లింపులు చేపట్టారు అనే అంశం బయటికి పొక్కడంతో ఇప్పటికే ఆలయ అధికారులు ఏజెన్సీ నిర్వాహకులను తీవ్రంగా మందలించినట్లు తెలుస్తుంది. ఏజెన్సీ సిబ్బంది జీతభత్యాల్లో కోతలు వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని తీవ్రంగా హెచ్చరించినట్లు సమాచారం.

# పీఎఫ్ ఖాతా బోగస్ కంపెనీకి లింకైందా?




ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ కలిగిన ఉద్యోగులకు బిగ్ అలర్ట్. మీ పీఎఫ్ ఖాతా ఏదైనా బోగస్ కంపెనీకి లింకైందా? ఓసారి చెక్ చేసుకోండి. అలా అయితే మీ డబ్బులు మొత్తం ఖాళీ అవడమే కాకుండా మూన్ లైటింగ్ సమస్య ఎదుర్కోవలసి వస్తుంది. మరి ఎలా డీలింక్ చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓలో అకౌంట్ ఉన్న ఉద్యోగులందరికీ బిగ్ అలర్ట్. ఇటీవల హైదరాబాద్‌కి చెందిన ఓ ఉద్యోగి సైబర్ నేరగాళ్లకు లొంగకపోవడంతో అతడి ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ ను బోగస్ కంపెనీకి అనుసంధానం చేశారు. అది తెలియకుండా మరో కంపెనీకి ఇంటర్వ్యూకు వెల్లడంతో ఒకేసారి రెండు కంపెనీల్లో పని చేస్తున్నట్లు రికార్డుల్లో కనిపించింది. దీంతో మూన్ లైటింగ్ చేశారని ఉద్యోగం అవకాశం కోల్పోవాల్సి వచ్చింది. డిమాండ్ చేసిన డబ్బులు ఇవ్వలేదనే కారణంగా బోగస్ కంపెనీలకు పీఎఫ్ ఖాతాలను లింక్ చేస్తున్నారు నేరగాళ్లు. మీ ఖాతాను ఓసారి చెక్ చేసుకోండి. మీ పీఎఫ్ ఖాతా సైతం తెలియని కంపెనీకి లింక్ అయితే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

బోగస్ కంపెనీలకు లింకైన పీఎఫ్ ఖాతాలను తొలగించాలంటో గతంలో ఈపీఎఫ్ఓకు పరిపాలన, సాంకేతిక పరిమైన అడ్డంకులు ఎదురయ్యేవి. కానీ, ఇప్పుడు ఉద్యోగులే సొంతంగా బోగస్ కంపెనీ వివరాలను తొగించుకునేందుకు డీలింక్ ఆప్షన్ అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈపీఎప్ఓ రూల్స్ ప్రకారం ఒక వ్యక్తి ఒకేసారి రెండు కంపెనీల్లో పని చేయకూడదు. ఈ నిబంధనను ఆసరగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు ఉద్యోగులను డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇవ్వని వారి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను యూపీ, రాజస్థాన్, ఒడిశా, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో నమోదు చేసిన బోగస్ కంపెనీలకు జత చేస్తున్నారు. ఇలాంటి మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు ఇటీవల పెరగడంతో ఈపీఎఫ్ఓ డీలింక్ ఆప్షన్ తీసుకొచ్చింది.

### డీలింక్ ఎలా చేయాలి?

1పీఎఫ్ ఖాతాదారులు ముందుగా ఈపీఎఫ్ మెంబర్ పోర్టల్‌లోకి యూఏఎన్ నంబర్, పాస్‌వర్డ్ సాయంతో లాగిన్ కావాలి. 1హెూం పేజీలో వ్యూ ఆప్షన్లలో ఉండే సర్వీస్ హిస్టరీపై క్లిక్ చేయాలి. 1ఈ సర్వీసు హిస్టరీలో మీ పీఎఫ్ అకౌంట్, కంపెనీల పేర్లు కనిపిస్తాయి. మీ పీఎఫ్ ఖాతా తెలియకుండా ఏదైనా కంపెనీతో లింకై ఉంటే దాని పక్కనే డీలింక్ ఆప్షన్ కనిపిస్తుంది. 1బోగస్ కంపెనీకి చెందిన డీలింక్ ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. ఆ తర్వాత ఆధార్ లింక్ అయిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. 1ఈ ఓటీపీని ఎంటర్ చేసి సబ్మిట్ చేస్తే డీలింక్ ప్రక్రియ పూర్తవుతుంది. 1 ఆ తర్వాత సర్వీసు హిస్టరీ చెక్ చేస్తే డీలింక్ అయిన కంపెనీల వివరాలు కనిపించవు. 1ఒక వేళ ఉద్యోగి నిజంగానే ఒకేసారి రెండు కంపెనీల్లో పని చేస్తే, రెండు కంపెనీలు చందా చెల్లించినట్లయితే డీలింక్ చేసేందుకు కుదరదు. ఎర్రర్ వస్తుంది. 1డీలింక్ చేసే సంస్థ విషయంలో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ఈపీఎఫ్ఓ సూచిస్తోంది.

# లోన్ వడ్డీ రేట్లు పెంచిన రెండు దిగ్గజ బ్యాంకులు..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొద్ది రోజుల కిందట కీలక రెపో రేట్లను తగ్గించిన సంగతి తెలిసిందే. దీంతో బ్యాంకులు రెపో ఆధారిత వడ్డీ రేట్లను తగ్గించే పనిలో పడ్డాయి. ఇప్పటికే చాలా బ్యాంకులు తగ్గించేశాయి. ఇదే సమయంలో కొన్ని బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌లో కూడా కీలక మార్పులు చేశాయి. కొన్ని ఎంసీఎల్ ఆర్ పెంచగా.. ఇంకొన్ని తగ్గించాయి.

బ్యాంకుల్లో లోన్లు తీసుకునే వారికి ఇటీవల ఆర్బీఐ నిర్ణయంతో ఊరట కలిగిందన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఐదేళ్ల తర్వాత రెపో రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. దీంతో ఇదే సమయంలో రెపో ఆధారిత వడ్డీ రేట్లు ఇప్పటికే చాలా బ్యాంకుల్లో తగ్గాయి. దీంతో ఆయా లోన్లపై ఈఎంఐ లేదా టెన్యూర్ తగ్గుతుందని చెప్పొచ్చు. ఇంకా.. చాలా బ్యాంకులు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను కూడా ఫిబ్రవరి నెలలో సవరించాయి. రెండు బ్యాంకులు పెంచగా.. ఒక బ్యాంకు మాత్రం తగ్గించింది. కొన్నేమో యథాతథంగానే ఉంచాయి.

ఎంసీఎల్ఆర్ అంటే రుణ ఆధారిత వడ్డీ రేట్లు. దీనినే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు అంటారు. అం టే.. ఇక్కడ ఈ ఎంసీఎల్ఆర్ కంటే తక్కువ వడ్డీకి బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు వీల్లేదు. అన్ని బ్యాంకులకు ఒకే విధానం ఉండాలన్న ఉద్దేశంతో ఆర్బీఐ ఈ విధానం తీసుకొచ్చిం ది. ఎంసీఎల్ఆర్ పెంచితే.. లోన్ ఈఎంఐ




పెరుగుతుంది. ఎంసీఎల్ఆర్ తగ్గిస్తే.. లోన్ ఈఎంఐ తగ్గుతుందని చెప్పొచ్చు.

ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన కెనరా బ్యాంకు.. ఎంసీఎల్ఆర్ తగ్గించింది. ఇక్కడ గరిష్టంగా 15 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఒక నెల టెన్యూర్‌పై ఎంసీఎల్ఆర్ 10 బేసిస్ పాయింట్లు తగ్గి 8.45 శాతం నుంచి 8.30 శాతానికి తగ్గింది. ఇక ఇతర టెన్యూర్లపై ఎంసీఎల్ఆర్ ఏం మారలేదు. ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ 8.35 శాతంగా ఉంది. 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.55 శాతంగా ఉంది. 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.90 శాతంగా ఉంది. ఏడాది ఎంసీఎల్ఆర్ చూస్తే 9.10 శాతంగా ఉంది. రెండేళ్ల ఎంసీఎల్ఆర్ ఇక్కడ 9.35 శాతం ఉండగా.. ఇవి ఫిబ్రవరి 12 నుంచి అమల్లోకి వచ్చాయి.

**అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు..**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎంసీఎల్ఆర్ స్వల్పంగా పెంచింది. ఇక్కడ ఓవర్‌నైట్ టెన్యూర్ ఎంసీఎల్ఆర్ 5 బేసిస్ పాయింట్లు పెరగ్గా 9.20 శాతానికి చేరింది. ఇందులో అన్ని టెన్యూర్లపై 9.20 శాతం నుంచి 9.45 శాతంగా ఉన్నాయి. ఫిబ్రవరి 7 నుంచి ఇవి వర్తిస్తున్నాయి. ఇక ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు.. పంజాబ్ నేషనల్ బ్యాంకులో లెండింగ్ రేట్లు 5 బేసిస్ పాయింట్ల మేర పెరిగాయి. ఇది అన్ని టెన్యూర్లపై వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1 నుంచే ఇది అమల్లోకి వచ్చింది. ఇక్కడ కనీసం 8.40 శాతం నుంచి గరిష్టంగా 9.35 శాతంగా ఎంసీఎల్ఆర్ ఉంది. ఇక ఐడీబీఐ బ్యాంకులో రుణ రేట్లు మారలేదు. ఇవి 8.45 శాతం నుంచి 10.15 శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడాలోనూ స్థిరంగానే ఉన్నాయి. దీంట్లో 8.15 శాతం నుంచి గరిష్టంగా 9 శాతంగా ఉంది. ఇది ఫిబ్రవరి 12 నుంచే అమలవుతోంది.

# అంబానీకి చుక్కెదురు..

2000 సంవత్సరంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రభుత్వం న్యూ ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్సింగ్ పాలసీ తొలి విడతలో రిలయన్స్ కన్సార్షియానికి కేజీ డీబ్లూఎస్ 98/3 కేజీ- డీ6 బ్లాక్ గ్యాస్ వెలికితీత కోసం కేటాయించింది. ఇందులో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు 90 శాతం, కెనడాకు చెందిన నికో రిసోర్సెస్‌కు 10 శాతం వాటా ఉంది. అయితే దాదాపు 10 ఏళ్ల తర్వాత బీపీ సంస్థకు రిలయన్స్ 30 శాతం వాటాను విక్రయించింది. తర్వాత కాలంలో దీనిని ప్రభుత్వం రంగ కంపెనీ అయిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ కొనుగోలు చేసింది. దీని పక్కనే ఉన్న గోదావరి బ్లాక్‌ను ప్రభుత్వం నామినేషన్ పద్ధతిలో 1997లో ఓఎన్జీసీకి కేటాయించింది.

రిలయన్స్, ఓఎన్‌జీసీ మధ్య 2013లో వివాదం మొదలైంది. ఓఎన్‌జీసీ కేజీ-డీ5 బ్లాక్, జీ-4 బ్లాక్ రిజర్వాయర్ల నుంచి రిలయన్స్ కేజీ-డీ6 బ్లాక్ కనెక్టివిటీ ఉందని అనుమానిస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ కి లేఖ రాసింది. గోదావరి, కేజీ-డీడబ్ల్యూఎన్ 98/2 బ్లాకుల్లో ఉన్న జియోలాజికల్ అండ్ జియోఫిజికల్ వివరణాత్మక డేటా ద్వారా రిలయన్స్ బ్లాక్, ఓఎన్‌జీసీ బ్లాక్‌ల మధ్య గ్యాస్ కనెక్టివిటీ ఉందని తెలిపింది. మొదట గ్యాస్ ఉత్పత్తిని ప్రారంభించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ పూర్తి స్థాయిలో ఓఎన్ జీసీ వనరులను సైతం వాడుకుందని తెలిపింది. ఆ తర్వాత 2014 మే 15వ తేదీన ఢిల్లీ హైకోర్టులో రిలయన్స్ గ్యాస్ చోరీపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 2014 సెప్టెంబర్ 10వ తేదీన ప్రభుత్వం ఈ విషయంపై ఓ నిర్ణయం తీసుకోవాలని ఓఎన్‌జీసీ పిటిషన్‌ను తోసిపుచ్చింది. దీనిపై థర్డ్ పార్టీ అధ్యయనం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. డిగోలెయర్, మ్యాక్ నాటన్ కన్సల్టెంట్‌ను నియమించింది. ఈ కంపెనీ 2015 నవంబర్ 19వ తేదీన నివేదిక ఇచ్చింది. 2009 ఏప్రిల్ 1 నుంచి 2015 మార్చి 31 వరకు ఓఎన్‌జీసీకి చెందిన రూ.10 వేల కోట్ల విలువైన గ్యాస్‌ను రిలయన్స్ ఉత్పత్తి చేసి విక్రయించిందని తేల్చి చెప్పింది. రిలయన్స్ దాని భాగస్వామ్య బీపీ, నికోలు 1.55 బిలియన్ డాలర్లను ఓఎన్‌జీసీకి చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిని వ్యతిరేకించిన రిలయన్స్ ఆర్బిట్రేషన్‌కు వెళ్లింది. 2018 జులై నెలలో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ ప్రభుత్వం క్లెయిమ్ చేసిన రూ.13,500 కోట్లకు చెందిన పేమెంట్లను తోసిపుచ్చింది. అంతర్జాతీయ మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులో వివాదం లేదని, జస్టిస్ అనూప్ భంబానీ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ పేర్కొంది. జస్టిల్ రేఖపల్లి, జస్టిస్ సౌరభ్ బెనర్జీలు 2023 మే 9వ తేదీన 2018 ఆర్బిట్రేషన్ తీర్పును తోసిపుచ్చుతూ ఫిబ్రవరి 15వ తేదీన తీర్పు వెలువరించింది.

# ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత!




బ్యాంకులో పొదుపు ఖాతా అనేది దాదాపు అందరి వద్ద ఉంటుంది. సేవింగ్స్ అకౌంట్ లోని బ్యాలెన్స్ పైనా బ్యాంకులు వడ్డీ చెల్లిస్తాయి. బ్యాలెన్స్ బట్టి ఈ వడ్డీ ఉంటుంది. అయితే, ఈ ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లను తగ్గించి ఖాతాదారులకు షాకిచ్చింది. ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన కోటక్ మహీంద్రా బ్యాంక్ తమ ఖాతాదారులకు షాకిచ్చింది. తమ బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉన్న వారికి బ్యాడ్‌న్యూస్ చెప్పింది. పొదుపు ఖాతా వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. కోటక్ మహీంద్రా బ్యాంకులో రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు బ్యాలెన్స్ పై ఇస్తున్న పొదుపు ఖాతాలపై ఈ వడ్డీ రేట్ల తగ్గింపు ఉంటుందని తెలిపింది. అకౌంట్ బ్యాలెన్స్ ఆధారంగా వడ్డీ రేట్లు అందిస్తోంది. సవరించిన కొత్త వడ్డీ రేట్లు ఫిబ్రవరి 17, 2025 నుంచే అమలులోకి తీసుకొస్తున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్లో పేర్కొంది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గిస్తున్నట్లు ఫిబ్రవరి 7, 2025 రోజున ప్రకటించిన సంగతి తెలిసిందే. రెపో రోటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించింది. ఆర్‌బీఐ నిర్ణయం తర్వాత కోటక్ మహీంద్రా బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ల వడ్డీ రేటులో కోత పెట్టింది. రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల మధ్య బ్యాలెన్స్ ఉన్న ఖాతాలపై వడ్డీ రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టినట్లు కోటక్ బ్యాంక్ తెలిపింది. ఈ కోటక్ బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్లు, అందులోని బ్యాలెన్స్ ఆధారంగా తాజా వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

కోటక్ బ్యాంక్ డైలీ సేవింగ్స్ అకౌంట్స్ బ్యాలెన్స్ రూ.5 లక్షల వరకు ఉంటే వార్షిక వడ్డీ రేటు 3 శాతంగా ఉంది.

ఇప్పటి వరకు రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు 3.50 శాతం వడ్డీ ఇస్తుండగా దానిని 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టి 3 శాతానికి తగ్గించింది.

అలాగే రూ.50 లక్షల పైన బ్యాలెన్స్ ఉండే ఖాతాలపైనా వడ్డీ రేటులో 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఇప్పటి వరకు 4 శాతం వడ్డీ ఇస్తుండగా దానిని 3.50 శాతానికి తగ్గించింది.

ఈ కొత్త వడ్డీ రేట్లు రెసిడెంట్, నాన్ రెసిడెంట్ అకౌంట్లు రెండింటికీ వర్తిస్తాయని బ్యాంక్ తెలిపింది.

సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లు ఎలా లెక్కిస్తారు?

సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్ల లెక్కింపు ఏప్రిల్ 1, 2016 నుంచి త్రైమాసిక పద్ధతిన లెక్కిస్తున్నారు. డైలీ ప్రొడక్ట్ ఆధారంగా లెక్కించి మూడు నెలలకు ఒకసారి ఖాతాలో జమ చేస్తారు. ఆర్థిక సంవత్సరంలో జూన్ 30, సెప్టెంబర్ 30, డిసెంబర్ 31, మార్చి 31వ తేదీన ఖాతాల్లో వడ్డీ జమ చేస్తారు.

# నీరు లేక అల్లాడుతున్న పాకిస్తాన్..

## 700 అడుగులు తవ్వినా చుక్క నీరు రావట్లే..!



పాకిస్తాన్ నెత్తిపై మరో పిడుగు వచ్చిపడింది. ఇప్పటికే అప్పులు, విదేశీ మారక నిల్వలు అడుగంటిపోవడం, ఆకలి కేకలు, రాజకీయ అస్థిరత, ఆర్మీ నియంత్రణతో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్న దాయాది దేశం ఇప్పుడు మరో సమస్యలో చిక్కుకుంది. నీరు లేక ఆ దేశం అల్లాడిపోతోంది. వందల అడుగుల లోతుకు వెళ్లినా నీటి చుక్క కానరావడం లేదు. దీంతో నీరు లేక పాక్‌వాసులు.. తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారు. దాయాది దేశం పాకిస్తాన్‌లో నీటి కొరత తీవ్ర స్థాయికి చేరుకుంది. అక్కడి భూగర్భ జలాలు వేగంగా అడుగంటిపోతున్నాయి. దీంతో ఎన్ని అడుగుల మేర తవ్వినా ఒక్క చుక్క నీరు కూడా కనిపించ డం లేదు. 700 అడుగులు తవ్వినా నీళ్లు రాకపోవడంతో.. పాక్‌వాసుల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే తిండి లేక విలవిలలాడుతుండగా మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు.. ఇప్పుడు నీటి సమస్య కూడా పెరిగిపోవడంతో.. ఏం చేయాలో, ఎలా బతకాలో అర్థం కాక పాకిస్తాన్ ప్రజలు అయోమయంలో మునిగిపోయారు. పాకిస్తాన్‌లో 1990ల్లో నీటి మట్టం 100 అడుగులు ఉండగా.. అప్పటి నుంచి క్రమంగా తగ్గుతూ వస్తూ ఇప్పుడు 700 అడుగులకు పడిపోయినట్లు అక్కడి శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇక ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే రానున్నది వేసవి కాలం కావడంతో.. పరిస్థితి ఇంకెంత భయంకరంగా ఉంటుందోనని పాకిస్తాన్ సతమతంలో పడింది. ఇప్పటికే ఫిబ్రవరి, మార్చి నెలల్లో తక్కువ వర్షపాతం నమోదు అవుతుందని పాకిస్తాన్ వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్‌లో కరువు పరిస్థితులు ఎదురవుతాయని హెచ్చరించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో అలర్ట్ అయిన రావల్పిండి నగర నీరు, పారిశుద్ధ్య సంస్థ.. నగరంలో ప్రజల నీటి అవసరాలకు సంబంధించి ముందు జాగ్రత్తగా కీలక సూచనలు చేసింది. రావల్పిండి నగరాన్ని కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటిస్తూ.. ప్రజలకు నీటి కొరత గురించి తీవ్ర హెచ్చరికలు చేసింది. ఇది కట్టుడు పళ్ల కంటే 300 రెట్లు ఉత్తమం! మరియు ధర చాలా చౌకగా ఉంటుంది

పాకిస్తాన్ వార్తాపత్రిక అయిన డాన్‌లో వచ్చిన ఒక రిపోర్ట్ ప్రకారం.. రావల్పిండిలోని గారిసన్ నగరంలో నివసిస్తున్న ప్రజలకు కరువు కారణంగా నీటి కొరత ఎక్కువగా ఏర్పడిందని రావల్పిండి నగర నీరు, పారిశుద్ధ్య సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ముహమ్మద్ సలీం అష్రఫ్ వెల్లడించారు. దీంతో పాటు జనాభా వేగంగా పెరుగుతుం డటం, అనేక ఆర్థిక కార్యకలాపాలు, వనరుల కొరత కూడా ఈ నీటి కొరతకు కారణం అమవుతున్నాయని చెప్పారు.

అయితే పాకిస్తాన్‌లో సీజన్‌లో వర్షాలు ఎక్కువగా కురవకపోవడం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. చాలా కాలంగా వర్షాలు పడకపోవడంతో రిజర్వాయర్లు, భూగర్భ జల వనరుల్లో నీటిమట్టం వేగంగా తగ్గిపోయిందని ముహమ్మద్ సలీం అష్రఫ్ తెలిపారు. ఈ కారణంగానే పాక్ ప్రజలు నీటి కొరతను ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. రావల్పిండి నగరానికి ప్రతిరోజూ 68 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం అవుతాయని పేర్కొన్నారు. అయితే రావల్-ఖాన్పూర్ ఆనకట్టలు, 490కి పైగా బోర్లు సహా ప్రస్తుతం ఉన్న అన్నిరకాల నీటి వనరులను ఉపయోగించినా.. 51 మిలియన్ గ్యాలన్ల నీరు మాత్రమే అందుంతోందని చెప్పారు. అంటే ఇప్పటికే రావల్పిండి నగరంలో నీటి సమస్య ఉందని.. రానున్న కాలంలో అది మరింత ఎక్కువ అయ్యే పరిణామాలు కనిపిస్తున్నాయని.. స్థానిక అధికారులు పేర్కొంటున్నారు.

# మరోసారి కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై దుమారం

గతేడాది సార్వత్రిక ఎన్నికల సమయంలో సీనియర్ రాజకీయ నేత, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ మాజీ ఛైర్మన్ శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. దక్షిణ భారత ప్రజలు ఆఫ్రికన్లలా, ఉత్తరాది ప్రజలు అరబ్బులుగా, తూర్పున ఉండేవారు ప్రజలు చైనీయుల్లా ఉంటారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర విమర్శలకు కారణమయ్యాయి. ఇది కాంగ్రెస్ పార్టీని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ఈ క్రమంలో ఆయనతో పార్టీ పదవులకు రాజీనామా చేయించింది.

కాంగ్రెస్ సీనియర్ నేత శ్యామ్ పిట్రోడా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పొరుగు దేశం చైనాను శత్రువులా చూడొద్దని, వారి నుంచి వచ్చే ముప్పు ఊహించనివిధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. అంతేకాదు, ఆ దేశాన్ని గుర్తించి, గౌరవించాల్సిన సమయం వచ్చిందన్న పిట్రోడా... ఇకనైనా భారత్ తన వైఖరి మార్చుకొని శత్రువులా చూడటం మానుకోవాలని ఆయన సూచించారు. ఓ ఇంటర్వ్యూలో శ్యామ్ పిట్రోడా మాట్లాడుతూ.. చైనా పట్ల భారత్ అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరి ఇరుదేశాల మధ్య వైరాన్ని పెంచుతోందని అన్నారు.

“చైనా పట్ల భారత్ వైఖరి ముందు నుంచి ఘర్షణాత్మకంగానే ఉంది.. మనం అనుసరిస్తోన్న విధానం దేశానికి కొత్త శత్రువులను సృష్టిస్తోంది.. భారత్‌కు సరైన మద్దతు దక్కడం లేదు. ఇప్పటికైనా భారత్ వైఖరిలో మార్పు రావాలి.. ఇది కేవలం చైనాకు మాత్రమే కాదు ఇతర దేశాలకు వర్తిస్తుంది. అయినా చైనా నుంచి ఏమి ముప్పుందో నాకు అర్థం కావడం లేదదు. చైనాను అమెరికా తరచూ శత్రువుగా పేర్కొంటూ.. భారత్‌కు కూడా అదే అలవాటు చేస్తోంది.. అభివృద్ధి చెందుతున్న దేశాలు మరింత వేగంగా... పేద దేశాలు మరింత వేగంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది.. మరోవైపు, అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధి రేటు తగ్గుతోంది.. ఈ దేశాల జనాభాలో వృద్ధులు ఎక్కువగా ఉంటున్నారు.. ఇక, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో యువత ఎక్కువగా ఉంది.. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మనం ముందుకెళ్లాలి’ అని పిట్రోడా సూచించారు. అన్ని దేశాలు ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా ప్రపంచ దేశాలు సంబంధాలు, కమ్యూనికేషన్ పెంచుకుని. అవసరమైన సమయంలో ఒకరొకరు సహకారం అందించుకోవాలని అన్నారు. కాగా, ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ పార్టీకి చైనా అంటే అమితమైన ప్రేమ అని, అందుకు పిట్రోడా వ్యాఖ్యలే నిదర్శనమని మండిపడింది.

**శ్యామ్ పిట్రోడా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పొరుగు దేశం చైనాను శత్రువులా చూడొద్దని, వారి నుంచి వచ్చే ముప్పు ఊహించనివిధంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. అంతేకాదు, ఆ దేశాన్ని గుర్తించి, గౌరవించాల్సిన సమయం వచ్చిందన్న పిట్రోడా... ఇకనైనా భారత్ తన వైఖరి మార్చుకొని శత్రువులా చూడటం మానుకోవాలని ఆయన సూచించారు.**

‘మన భూభాగంలో 40,000 చదరపు కిలోమీటర్లను చైనాకు అప్పగించిన వారికి ఇప్పటికీ ఆ దేశం నుంచి ఎటువంటి ముప్పు కనిపించడం లేదు.. కాంగ్రెస్ పార్టీకి చైనా పట్ల ఉన్న అమితమైన అభిమానం వెనుకున్న రహస్యం 2008 కాంగ్రెస్-చైనా కమ్యూనిస్ట్ పార్టీ మధ్య జరిగి అవగాహన ఒప్పందంలో దాగి ఉంది’ అని బీజేపీ జాతీయ అధికారి ప్రతినిధి తుహిన్ సిన్హా ఆరోపించారు.

# చైనాను శత్రువులా చూడొద్దు..



అమెరికాలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చైనా సరిహద్దుల్లో వాస్తవాధీన రేఖ వెంబడి కొనసాగుతోన్న ఉద్రిక్తతల నివారణకు సాయం చేస్తానంటూ ట్రంప్ చేసిన ప్రతిపాదనను భారత్ సున్నితంగా తిరస్కరించింది. పొరుగు దేశాలతో ఉన్న వివాదాల పరిష్కారం కోసం భారత్ ఎప్పుడూ ద్వైపాక్షిక చర్చలనే మార్గంగా ఎంచుకుంటుందని భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి స్పష్టం చేశారు. దీంతో శామ్ పిట్రోడా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే, పిట్రోడా వివాదాస్ప వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతేడాది లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆయన భారతీయుల గురించి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఇది కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పడేయగా.. శామ్ పిట్రోడా వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటన చేసింది.

# ఢిల్లీ భూకంప సమయంలో “బూమ్” శబ్దాలు..

ఢిల్లీలో సోమవారం రోజు వేకువజామున భూకంపం సంభవించింది. విషయం గుర్తించిన ఢిల్లీ ప్రజలంతా ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. విపరీతంగా భయపడిపోతూనే చిన్న పిల్లలను ఎత్తుకుని, ముసలి వాళ్లను పట్టుకుని.. ప్రాణ భయంతో బిక్కుబిక్కుమంటూ రోడ్లపై కూర్చున్నారు. ఓవైపు భూమి కంపిస్తుండగానే.. మరోవైపు భారీ స్థాయిలో బూమ్ అంటూ శబ్దాలు రాగా.. మరింతగా వణికిపోయారు జనాలు. ఏం చేయాలో పాలుపోక నరకం చూశారు. అయితే ఈ బూమ్ శబ్దం రావడం వెనుక అసలు కారణం అదేనంటూ శాస్త్రవేత్తలు షాకింగ్ విషయాలు వెల్లడించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

సోమవారం వేకువజామున 5.36 గంటలకు ఢిల్లీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 4.0 తీవ్రతో భూమి కనిపించగా.. ప్రజలంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతుండగా.. భూకంప సమయంలో భారీ స్థాయిలో బూమ్ అంటూ శబ్దాలు వచ్చాయి. అవి కూడా వీడియోల్లో వినిపిస్తున్నాయి. అయితే ఇలా చప్పుళ్లు రావడం వెనుక మరేదో పెద్ద కారణమే ఉందని అంతా భావించారు. అది నిజమేనని శాస్త్రవేత్తలు తాజాగా వెల్లడించారు.

తక్కువ లోతులో ఉండే భూకంప కేంద్రం ఏర్పడినప్పుడు ప్రకంపన సమయంలో ఈ బూమింగ్ శబ్దాలు వినిపిస్తుంటా యని అమెరికా జియోలాజికల్ సర్వే నిపుణులు చెప్పుకొ చ్చారు. ఆ సమయంలో భూమిపై ప్రకంపనలు రావడంతోపాటు స్వల్ప కాలం వచ్చిన భూతరంగాలు గాల్లో కలిసి ధ్వని తరంగాలుగా మారతాయని వివరించారు. అధిక ఫ్రీక్వెన్సీ కంపనాల కారణంగా బూమ్ అనే శబ్దం వస్తుందని చెప్పారు. కొన్నిసార్లు కంపనాలు జరక్కపోయినా.. ఈ భారీ శబ్దాలు వచ్చే అవకాశం ఉందన్నారు. భూకంప కేంద్రం లోతు ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువగా బూమ్ అనే శబ్దాలు వినిపిస్తాయని చెప్పారు. ఈరోజు ఢిల్లీ, బిహార్‌లో వచ్చిన ప్రకంపనల్లో భూకంప కేంద్రాలు 5 కిలో మీటర్ల నుంచి 10 కిలో మీటర్ల లోతులోనే ఉన్నాయని.. అందుకే పెద్ద ఎత్తున బూమ్ అనే శబ్దాలు వచ్చినట్లు వెల్లడించారు. ఇదంతా ఇలా ఉండగా.. మళ్లీ ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూకంపాలు వచ్చే అవకాశం ఉందని.. ప్రజలంతా చాలా జాగ్రత్తగా ఉండాలని నేరుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే వెల్లడించారు. చూడాలి మరి ముమ్ముందు ఏం జరగనుంది అనేది.

# ఒకే ఇంట్లో శవాలై తేలిన కుటుంబ సభ్యులు..

కర్ణాటకలోని మైసూరులో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం కలవరపాటుకు గురి చేసింది. మైసూరులోని విశ్వేశ్వరయ్య నగర్‌లో సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన వెలుగు లోకి వచ్చింది. ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న ఒక కుటుంబ ంలో ఏకంగా నలుగురు వ్యక్తులు విగత జీవులుగా కనిపించడంతో మృతులను మైసూరులో వ్యాపారం చేస్తున్న చేతన్(45), అతని భార్య రూపాలి (43), వారు కుమారుడు కుశాల్(15), చేతన్ తల్లి ప్రియంవద(65)గా పోలీసు అధికారులు గుర్తించారు. వ్యాపారి చేతన్ మొదట తన భార్య, కుమారుడు, తల్లికి విషమిచ్చి వారు చనిపోయారు అని నిర్ధారించుకున్న తర్వాత తాను ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. వీరి ఆత్మహత్యకు అప్పుల బాధలే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులే వారిని ఆత్మహత్య కు ఉసిగొల్పినట్లు భావిస్తున్నారు. ఈ దారుణానికి ఒడిగట్టే ముందు చేతన్ అమెరి కాలో ఉంటున్న తన సోదరుడికి కాల్ చేసి, తన ఆర్థిక సమస్యల గురించి చెప్పుకున్నాడని, అప్పుల ఒత్తిడి తట్టుకోలేక కుటుంబంతో సహా ప్రాణాలు తీసుకుంటు న్నట్లు చెప్పి ఫోన్ కట్ చేసినట్లు పోలీసులు వివరాలు తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక

# టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టండి

### మామిడిపండ్ల గుజ్జు తయారీ పరిశ్రమల యజమానులకు జిల్లా కలెక్టర్ సూచన

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూన్ 17:**



మామిడిపండ్ల గుజ్జు తయారీ పరిశ్రమల వద్ద టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్ పరిశ్రమల యజమానులకు సూచించారు. మంగళ వారం రేణిగుంట మండలం, ఎస్ఎన్ పురం గ్రామంలోని శ్రీ వర్ష ఫుడ్ ప్రాడక్ట్ ఇండియా లిమిటెడ్ కు చెందిన మామిడి పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా తోతాపురి మామిడకాయలను తీసుకువచ్చిన రైతులకు ముందు వచ్చిన రైతులకు ముందుగా టోకెన్ జారీ చేసే పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించారు.ముందుగా ఒక ట్రాక్టర్ మామిడికాయలను ఎంత బరువు ఉంటుందో పరిశ్రమలోని వే బ్రిడ్జి వద్ద బరువును పరిశీలించారు. రైతులు తీసుకువచ్చే మామిడి కాయలను నమోదు చేసే ప్రక్రియను సంబంధిత ఉద్యానవన శాఖ అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ముందుగా మామిడికాయలతో నిండి ఉన్న ట్రాక్టర్ ను బరువు వేయడం జరుగుతుందని,ఆ కాయలు అన్లోడ్ చేసిన తర్వాత ఖాళీ ట్రాక్టర్ బరువును తూచి ఖాళీ బరువును తీసివేసి మిగిలిన బరువును నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పరిశ్రమలో మామిడికాయలను నిల్వ ఉంచిన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ వర్ష ఫుడ్ ప్రోడక్ట్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ విశ్వనాథ నాయుడు తమ యూనిట్లో 250 నుండి 300 టన్నులవరకు నిల్వ ఉంచుకొనే సామర్థ్యం ఉందని తెలిపారు. ప్రస్తుతం 15 రైపనింగ్ చాంబర్స్ లో పూర్తిస్థాయిలో మామిడికాయలు నిల్వలు ఉన్నాయన్నారు. అందుకనే తాము ఇంకా రైతుల వద్ద నుంచి మామిడి కాయలను అన్లోడ్ చేయలేదన్నారు.అనంతరం మామిడి పండ్లను శుద్ధి చేసే తీరును అక్కడి నుండి వాటిని గుజ్జుగా తయారు చేసే విధానాన్ని ఆ పరిశ్రమ డైరెక్టర్లు విశ్వాస్, వర్ష లు జిల్లా కలెక్టర్ వివరించారు. ఆ యూనిట్ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడే ఉన్న మామిడికాయలను తీసుకువచ్చిన రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. తమ తోతాపురి మామిడికాయలను పూర్తి కాపు అయ్యేంతవరకు స్థానిక మామిడి పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమలు కేంద్రాలు రైతుల నుండి మామిడికాయలను తీసుకుంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామిడిపళ్ళ గుజ్జు తయారి పరిశ్రమ యజమానులకు కేజీకి 8/- రూపాయలు చొప్పున రైతులకు అందించాలని సూచించిందని, అదే సమయంలో ప్రభుత్వం నుంచి రైతులకు ఒక కేజీకి నాలుగు రూపాయల చొప్పున సబ్సిడీని కూడా ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు. జిల్లాలోని తోతాపురి మామిడికాయల రైతులను ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి పరిశ్రమ వద్ద ఉద్యానవన శాఖ అధికారులను,రెవెన్యూ అధికారులను
ఏర్పాటు చేశామని, వారు రైతులు మామిడి పండ్ల పరిశ్రమల గుజ్జు తయారీ కేంద్రాల వద్దకు తీసుకువచ్చే మామిడికాయల టన్నులను నమోదు చేసుకోవడం జరుగుతోందన్నారు. ఆమేరకు ప్రభుత్వం అందించే సబ్సిడీని రైతుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు రైతులు తీసుకొని వచ్చే మామిడికాయల వివరాలను కంప్యూటరీకరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముందుగా స్థానిక రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత పల్ప్ యూనిట్ల యజమానులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీడీ సతీష్, మార్కెటింగ్ ఎడి సురేంద్రబాబు,స్థానిక తహసిల్దార్ సురేష్ బాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయకసాగర్ లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూన్17**

వినాయక సాగర్ అభివృద్ధి పనుల్లో పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం వినాయక సాగర్ ను, కొర్లగుంట వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో స్విమ్మింగ్ పూల్, గ్లో గార్డెన్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సాగర్ వాకింగ్ ట్రాక్ నందు పెరిగిన మొక్కలు కత్తిరించి వాకర్స్ కు ఇబ్బంది లేకుండా చేయాలని అన్నారు. అక్కడ ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటాలని అన్నారు. సాగర్ ను పరిశుభ్రంగా ఉంచి, ప్రజలకు ఆహ్లాదం కలిగించేలా ఏర్పాటు చేయాలని అన్నారు. కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణాన్ని పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ.రవి, డి.ఈ. రమణ, రాజు, వెంకట ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పసిపిల్లలకు వీధి కుక్కల నుంచి రక్షణ కల్పించాలి



**బేతంచెర్ల :ఉత్తేజిత ప్రతినిది**

.: బేతంచర్ల పట్టణంలోని పసి పిల్లల ప్రాణాలను వీధి కుక్కల నుండి రక్షణ కల్పించాలని సిపిఐ, మండల కార్యదర్శి భార్గవ్,వైసిపి పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్,మండల కన్వీనర్ తిరుమలేష్ రెడ్డి,కోరారు.వీధి కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం నగర పంచాయతీ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.అనంతరం కమిషనర్ హరిప్రసాద్,కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని వీధి కుక్కల దాడులలో చిన్నారులు స్కూల్ విద్యార్థులు పట్టణ ప్రజలు బయటకు రాలేను పరిస్థితి నెలకొంది అన్నారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఉదయ్, తిరుమలేష్,దస్తగిరి,నాగరాజ్,హరికృష్ణ,కోడె వెంకటేశ్వర్లు,మధు,ఇబ్రహీం,తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. ఎమ్మిగనూరు జూన్ 17 మంగళవారం
పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారులు డా,, కమళే గణేష్ పౌర హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, యు మం ఏంకోబులు సామాజిక సేవ కార్యకర్త పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ లివ్యవస్థాపకులు సింగనేటి నరసన్న అనాధ శవానికి ఎమ్మినూరు గోనెగండ్ల బైపాస్ బీసీ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారుఎమ్మిగనూరు పట్టణ పోలీసులు అందించిన సమాచారంమేరకు ఎమ్మిగనూరు టౌన్శ్రీనివాస థియేటర్ ఎదురుగా ఉన్న కరెంటు డీపు పక్కననిన్న తేది 16/06/2025లి సాయంత్రం 45 సంవత్సరాల మధ్య వయసుగల అనాధ వ్యక్తి పడి ఉన్నాడని అటుగా వెళుతున్న వ్యక్తులు 100 నెంబర్ కు ఫోన్ చేయగాపట్టణ పోలీసులకు హుటాహుటిన అక్కడకు చేరుకుని పడి ఉన్న వ్యక్తిని ప్రభుత్వా ఆస్పటల్ తీసుకెళ్లారు డాక్టర్లు చూసి చనిపోయాడని వారు తెలిపారు బాడీని మార్చురీ ఫ్రీజర్ బాక్స్ లో భద్రపరిచి అనాధ శవం వివరాల కోసం పోలీసులు కేసు నమోదు చేసి ఆరా తీయగా
తన వివరాలు
తెలవకగపోగా నేడు పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సాతర్ల ప్రసాద్ జిల్లా అధ్యక్షులు సామాజిక సేవ కార్యకర్త యు నరేష్,కానిస్టేబుల్ వై రంగన్న, ఎస్ బి కే బి నవాజ్ టౌన్ అధ్యక్షులు మల్లెపోగు అబ్రహం తదితరులు పూలమాలలు వేసి అంత్యక్రియలు పూర్తి చేశారు

## కాంప్లెక్స్ కు మంత్రివర్యులు టీజీ భరత్ శంకుస్థాపన



# మామిడి రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

### జిల్లాలోని మామిడి రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జూన్ 17**




జిల్లాలోని తోతాపూరి మామిడి రైతులను రాష్ట్ర ప్రభుత్వము అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి తో కలిసి మామిడి సేకరణ పై మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, రైతులు తీసుకున్న జాగ్రత్తలు వలన మామిడి దిగుబడి పెరిగిందని తెలిపారు. జనవరి నుంచి కూడా రైతులు మామిడి పండ్లు నాణ్యత క్వాలిటీ బాగుండాలని, మార్కెట్లో ఎక్కువ ధర రావాలనే ఉద్దేశంతో ఎరువులు వాడకం ప్రతిసారి రెండు మూడు సార్లు ఎరువులు వాడడం కంటే అదనంగా ఎక్కువ వాడడం జరిగిందని తెలిపారు. దీనివలన ఇన్పుట్ కాస్ట్ పెరగడం జరిగిందని తెలిపారు. గడిచిన రెండు మూడు సంవత్సరాల కంటే గుజ్జు పరిశ్రమ ఈ సంవత్సరం ఎగుమతి ఎక్కువ చేయడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, యుక్రేయన్ యుద్ధం వలన మామిడి పల్ప్ ఎగుమతి అనేది చాలావరకు తగ్గిందని అన్నారు. పక్క రాష్ట్రాలైనటువంటి తమిళనాడు కర్ణాటకలో క్రిష్ణగిరి మార్కెట్ నుంచి మార్కెట్ గుజ్జు పరిశ్రమల నుంచి పార్లే ,కోకోకోలా, పెప్సీ కంపెనీ వాళు ఎక్కువగా కొనుగోలు చేశారని తెలిపారు. దాని కారణంగా గత రెండు సీజన్ లోను గుజ్జు నిల్వలు అలాగే ఉండిపోయాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారులు గుజ్జు పరిశ్రమలు ,రైతులు, రైతు సంఘాల నేతలతో సమావేశం నిర్వహించి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. మామిడి గుజ్జు పరిశ్రమలు తీసుకున్న లోన్లకు సంబంధించిన వడ్డీల విషయంలో ప్రత్యేక కార్యాచరణం చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా రైతులకు న్యాయం జరిగేలా మద్దతు ధర కిలోకి 12 రూపాయల కొనుగోలుతో తోతాపూరిని కొనుగోలు చేయలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రాసెసింగ్ యూనిట్ వారు రైతులకు చెల్లించాల్సిన ధర 8 రూపాయలు, మరియు 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా ప్రతి రైతు చివరి పంట వరకు అందరినీ ప్రభుత్వము ఆదుకుంటుందని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కూడా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ని రైతులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేయడం జరిగిందని ఎక్కడ కూడా ప్రాసెస్ యూనిట్ వారు రైతులను ఇబ్బంది పెట్టడం జరగకూడదని వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గడిచిన వారం నుంచి తిరుపతి జిల్లాలో రోజుకు 2 వేల మెట్రిక్ టన్నులు మనం రీచ్ అవుతున్నాము అని ఈరోజుతో కలిపి 16 వేల మెట్రిక్ టన్నులు ప్రోసెస్ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 27 కలెక్షన్ల ర్యాంపులు మరియు రెండు వ్యవసాయం మార్కెట్ యార్డులు సేకరణలో ఉన్నాయని తెలిపారు. ప్రతి ప్రాసెసింగ్ యూనిట్ ర్యాంప్ మార్కెట్ యార్డ్ వద్ద సేకరణ పర్యవేక్షించడానికి సంబంధిత అధికారులు ఉన్నారని తెలిపారు.రైతులు ఎలాంటి తొందరపాటు లేకుండా పంట కోత కోయవద్దని అలాగే మామిడి పక్వానికి వచ్చిన తరువాత కోయాలని తెలిపారు. చివరి కేజీ వరకు ప్రభుత్వము ప్రతి రైతుకి నాలుగు రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు మండీలు, ట్రేడర్స్ గుజ్జు పరిశ్రమల దగ్గరికి తొందరపడి వెళ్ళవద్దని దిగుబడు రాకముందే కోతకోయొద్దని తెలిపారు. జిల్లాలోని మామిడి రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న క్రింది హెల్ప్ లైన్ కు కాల్ చేసి తెలుసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ తెలిపారు
హెల్ప్ లైన్ నెంబర్ 0877 2236007ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, ఉద్యన శాఖ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి జూన్ 17**

మంగళవారం నాయకులు అధికారుల ఆధ్వర్యంలో క్రీడ కాంప్లెక్స్ స్టేడియం శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మరియు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ బాబు , కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా కల్లూరు మండలం లక్ష్మీపురం పరిధిలో గ్రీన్ కో కంపెనీ ఆధ్వర్యంలో నిర్మించనున్న క్రికెట్ స్టేడియం మరియు క్రీడా కాంప్లెక్స్ కు మంత్రివర్యులు టీజీ భరత్ శంకుస్థాపన చేశారు.**

# బ్లడ్ క్యాన్సర్ లక్షణాలు...



క్యాన్సర్ అనే మాట వినగానే చాలా మంది భయపడతారు. ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ రోజురోజుకి ఈ సమస్య పెరుగుతోంది. బ్లడ్ క్యాన్సర్ అత్యంత సాధారణ రకం క్యాన్సర. బ్లడ్ క్యాన్సర్ అనేది రక్తకణాలు, ఎముక మజ్జలని ప్రభావితం చేసే క్యాన్సర్. ఇది తెల్ల రక్తకణాల అసాధారణ ఉత్పత్తి వల్ల వస్తుంది. పూర్తి వివరాలు తెలుసుకుందాం.

లుకేమియా అంటే.. అసాధారణ తెల్ల రక్త కణాలు నియంత్రణ లేకుండా విభజించబడి, చివరికి సాధారణ తెల్ల రక్త కణాలని భర్తీ చేస్తాయి. లుకేమియా సమస్య దాని ప్రధాన లక్షణాలు, చికిత్స గురించి హైదరాబాద్ యశోద హాస్పిటల్స్‌లోని సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ అంకాలజిస్ట్ %౭% హెమటో అంకాలజిస్ట్ డా. నిఖిల్ ఎస్ ఘద్యల్ పాటిల్ పూర్తి విషయాలు చెబుతున్నారు.

లుకేమియా రకాలు.. లుకేమియాలో చాలా రకాలు ఉన్నాయి. వీటిలో స్థిరమైన, దీర్ఘకాలిక రకాలైన లుకేమియా, లింఫోమా, మైలోమా, మైలోడిస్ప్లస్టిక్ సింద్రోమ్, మైలోప్రొలిఫెరేటివ్ నియోప్లాజమ్(క్రానిక్ మైలోయిడ్ లుకేమియా)లు ఉన్నాయి. అక్యూట్ అంటే స్పీడ్‌గా స్ప్రెడ్ అవుతున్న క్యాన్సర్. క్రానిక్ అంటే నెమ్మదిగా పెరిగే క్యాన్సర్. ఏ వయసు వారినైనా లుకేమియా ప్రభావితం చేసినప్పటికీ, తీవ్రమైన లింఫోసైటిక్ లుకేమియా వంటి కొన్ని రకాల లుకేమియా పిల్లలని ఎక్కువగా ఎఫెక్ట్ చేస్తుంది.

లక్షణాలు.. ఈ వ్యాధి లక్షణాలు అనేవి లుకేమియా రకాన్ని బట్టి ఉంటుంది. తీవ్రమైన రక్త క్యాన్సర్స్ సాధారణ లక్షణాలు అలసట, తిరిగి వచ్చే అంటువ్యాధులు, జ్వరం, రాషెస్, చిగుళ్ళ గాయాల నుండి రక్తస్రావం, రక్తహీనత, గడ్డలు, వాపు(లింఫోమాలో కనిపిస్తాయి), ఎముక నొప్పి (మైలోమాలో కనిపిస్తుంది) వీటితో బరువు తగ్గడం వంటివి కూడా ఉంటాయి. దీర్ఘకాలిక లుకేమియా మొదట్లో ఎలాంటి లక్షణాలను చూపించకపోవచ్చు. అయితే, వ్యాధి ముదిరే కొద్దీ లక్షణాలు కునిపిస్తాయి.







కారణాలు.. లుకేమియా అనేది కుటుంబ చరిత్ర, ధూమపానం, క్యాన్సర్ నిరోధక మందులు వాడడం, క్యాన్సర్ ట్రీట్‌మెంట్ రేడియేషన్ వంటి కారకాలు ఓ వ్యక్తికి రక్త క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి. అలాగే, ఎప్స్టీన్ బార్ వైరస్ వంటి కొన్ని వైరస్‌లు లింఫోమా వంటి లుకేమియా ప్రమాదాన్ని పెంచుతాయి.

వ్యాధిని ఎలా నిర్ధారిస్తారు.. ముందుగా డాక్టర్ శారీరక పరీక్ష, పూర్తి రక్త గణన, ఎముక మజ్జ పరీక్ష వంటి పరీక్షలు చేస్తారు. వీటితో ఫ్లో సైటోమెట్రీ, బయాప్సీ, సీటి స్కాన్, వంటి కొన్ని ప్రత్యేక పరీక్షల ద్వారా లుకేమియాని నిర్ధారిస్తారు.

ట్రీట్‌మెంట్..

లుకేమియా ట్రీట్‌మెంట్ వ్యాధి రకం రోగి ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. అక్యూట్ మైలోయిడ్ లుకేమియా, అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియా వంటి కొన్ని లుకేమియాలకు సాధారణంగా కీమోథెరపీతో ట్రీట్‌మెంట్ ఉంటుంది. దీర్ఘకాలిక లింఫోసైటిక్ లుకేమియా, లింఫోమా వంటి లుకేమియాలు, లక్షణం లేనివి అయితే స్టేజెస్ ప్రకారం మందులతో ట్రీట్‌మెంట్ చేస్తారు. మైలోయిడ్ లుకేమియా సాధారణంగా ఇమాటినిబ్ వంటి మెడిసిన్‌తో ట్రీట్‌మెంట్ ఉంటుంది. ఈ ట్రీట్‌మెంట్‌లో విప్లవాత్మక మార్పులొచ్చాయి. పేషెంట్స్ నోటి ద్వారా తీసుకునే మెడిసిన్స్‌తో దశాబ్దాల పాటు తీసుకోగలరు. కొన్ని అత్యాధునిక లుకేమియాలకు ఎముక మజ్జ మార్పిడి, కార్ట్‌జెల్ థెరపీ వంటి కొత్త ట్రీట్‌మెంట్స్ ఉంటాయి.

# ఇంట్లోనే తయారు చేయండి..







చాలా మందికి ముఖంపై మొటిమలు, చ్చలు, పిగ్మంటేషన్, అన్‌ఈవెన్ స్కిన్ వంటి సమస్యలు ఉంటాయి. ఇవన్నీ దూరమవ్వాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అందులో ఒకటి విటమిన్ సి సీరమ్ రాయడం. అయితే, దీనిని చాలా మంది కొంటుంటారు. ఇవి చాలా ఎక్స్‌పెన్సివ్. అలా కాకుండా ఈ సీరమ్‌ని ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అదెలానో చూద్దాం.

కావాల్సిన పదార్థాలు.. విటమిన్ సి క్యాప్సూల్ -4, తేనె -ఓ చెంచా, గ్లిజరిన్ - ఓ చెంచా, అలోవెరా జెల్ - ఓ చెంచా.

తయారీ విధానం.. విటమిన్ సి ట్యాబ్లెట్స్ మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. వాటిని తీసుకుని మెత్తగా చేయాలి. ఓ గిన్నె తీసుకుని అందులో విటమిన్ సి ట్యాబ్లెట్స్ పొడి, తేనె, గ్లిజరిన్, అలోవేరా జెల్ వేసి బాగా కలపాలి. అంతే సీరమ్ రెడీ.

బెనిఫిట్స్.. విటమిన్ సీ సీరమ్ అనేది స్కిన్ రొటీన్‌లో చాలా మంచిది. దీనిని రాయడం వల్ల నెమ్మదిగా చర్మంలోకి చర్మంలోకి చొచ్చుకుపోయి మొటిమలు, మచ్చలు, పిగ్మంటేషన్‌ని దూరం చేస్తుంది. దీనిని మాస్క్, ఫేస్ ప్యాక్‌ల్లో వాడొచ్చు. దీని వల్ల మీ స్కిన్ కాంతివంతంగా మెరుస్తుంది. ముందుగా ముఖాన్ని క్లీన్ చేశాక ఏదైనా టోనర్‌ని కొద్దిగా రాయండి. ఆ తర్వాత విటమిన్ సి సీరమ్ అప్లై రెండు నిమిషాల పాటు బాగా మసాజ్ చేయాలి. పగటి పూట సీరమ్‌ని అప్లై చేసి మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్ లోషన్ రాయండి. ఎందుకంటే బయటికి వెళ్ళినప్పుడు ఎండవల్ల రేడియేషన్ రాకుండా. మీరు రాత్రి పూట సీరమ్ అప్లై చేయాలనుకుంటే ముందుగా ముఖాన్ని క్లీన్ చేసి సీరమ్ రాయండి. తర్వాత మాయిశ్చరైజర్ రాయండి. ఈ సీరమ్‌లో గ్లిజరిన్, తేనె ఉంటుంది. కాబట్టి కాస్త జిగటగా అనిపిస్తుంది. కానీ, కచ్చితంగా మంచి రిజల్ట్స్ ఉంటాయి.

సైడ్ ఎఫెక్ట్స్.. ఈ సీరమ్ వాడడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఏమైనా ఉంటాయా అని అనుకుంటారు. చాలా వరకూ దీని వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అయితే, ముందుగా ప్యాచ్ టెస్ట్ చేయండి. దీనిని మీరు ఫ్రిజ్‌లో స్టోర్ చేసుకోండి.

తయారు చేసిన సీరమ్‌ని 15 రోజులు వాడుకోవచ్చు.

# మనం తినే ఈ ఫుడ్స్ పెంపుడు జంతువులకి



చాలా మంది ఇంట్లో పెంపుడు జంతువులని పెంచుతారు. ఆ జంతువులకి ఫుడ్స్ పెట్టే విషయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వాటికి ఎలాంట్నిహార పదార్థాలు తీసుకోవాలో, వీటికి ఎలాంటి ఫుడ్స్ పెట్టొచ్చో ఇప్పుడు చూద్దాం. చాలా మంది ఇళ్ళల్లో పెంపుడు జంతువులని పెంచుతుంటారు. కొంతమంది వాటి కోసం ప్రత్యేక భోజనం పెడితే, మరికొంతమంది ఇంట్లో వారి కోసం వండుకున్నవే వాటికి కూడా పెడతారు. కానీ, మనుషులు, జంతువుల జీర్ణ వ్యవస్థ ఒకేలా ఉండదు. మీరు తినేవి వాటికి జీర్ణం కాకపోవచ్చు. దీని వల్ల అవి చెప్పలేవు. కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. పెంపుడు జంతువులు సరిగ్గా పెరగాలంటే పోషకాలతో కూడిన ఫుడ్ కావాలి. అలాంటి ఫుడ్స్ ఏంటో ముందుగా తెలుసుకోవాలి.

ఆపిల్స్‌లో విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందులో ఫైబర్ కూడా ఉంటుంది. దీని వల్ల మీ పెట్స్‌కి జీర్ణ సమస్యలు ఉండవు. వీటిని అలానే ముక్కలుగా కట్ చేసి వేయొచ్చు. అలా తినకపోతే ఏవైనా అవి తినే ఫుడ్‌లో కలిపి పెట్టొచ్చు. క్యారెట్స్‌లో కూడా విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. ఇవి కుక్కల్లో ఇమ్యూనిటీని పెంచుతాయి. చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అందుకే క్యారెట్స్ ముక్కల్ని కాకుండా పెట్స్‌కి పెట్టొచ్చు. చేపలు కూడా మన ఇంట్లోని పెంపుడు జంతువులకి చాలా ఇష్టం. కుక్కలు అయితే, వీటిని తినడానికి ఎక్కువగా ఇష్టపడతాయి. వీటిని తినిపించడం వల్ల ప్రోటీన్ అందడమే కాకుండా ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇందులోని విటమిన్ బి కంటెంట్ కుక్కల రక్తప్రసరణ, జీర్ణ వ్యవస్థని హెల్దీగా చేస్తాయి. ప్రతి ఒక్కరి ఇళ్లల్లోనూ రైస్ వండుతుంటారు. ఈ రైస్‌ని మీ పెంపుడు జంతువులకి పెట్టొచ్చు. దీని వల్ల ఎలాంటి జీర్ణ సమస్యలు ఉండవు.





సన్నగా తరిగిన బీన్స్ కుక్కలకి పెట్టొచ్చు. దీని వల్ల ఐరన్, విటమిన్ కె అందుతుంది. వీటిని పచ్చిగా వండి లేదా, వండి ఎలా అయినా పెట్టొచ్చు. పుచ్చకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మీ పెంపుడు జంతువులు డీహైడ్రేట్ కాకుండా చేస్తుంది. ఇందులో విటమిన్ ఎ, సి, బి 6లు కూడా ఉన్నాయి. కానీ, వీటైనంత వరకూ వాటి విత్తనాలు వేయకుండా చూసుకోండి.

ఇలా కొన్ని ఫుడ్స్‌ని మనం పెంచుకునే కుక్కలకి పెట్టొచ్చు. వీటితో పాటు పెట్స్ ఎక్స్‌పర్ట్స్ సూచించే ఫుడ్స్ కూడా పెట్టాలి. అదే విధంగా, వాటిని రోజూ ఈవెనింగ్ బయటికి తీసుకెళ్ళడం నడిపించడం చేస్తుండాలి. ఇలాంటివి చేస్తుంటే మీ పెట్స్ ఎంతో హెల్దీగా ఉంటాయి.

# ఆసనాలు చేస్తే జలుబు, దగ్గు తగ్గుతుంది..

ధ్యానం, యోగా, వర్కౌట్, మంచి ఫుడ్ తీసుకోవడం వల్ల బాడీలో ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీని వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలు దూరమవుతాయి. ఈ ఆసనాలు చేస్తే జలుబు, దగ్గు త్వరగా తగ్గుతుంది.. వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా కొన్ని సమస్యలు వస్తాయి. వీటి వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలొస్తాయి. బాడీలో ఇమ్యూనిటీ తగ్గడం వల్లే ఇలాంటి సమస్యలు వస్తాయి. జలుబు, దగ్గు చూడ్డానికి పెద్ద సమస్యలు కానప్పటికీ ఇవి ఇవి చాలా చిరాకు పట్టిస్తాయి. వీటిని పెద్దగా పట్టించుకోకపోతే దగ్గు సమస్య కఫంగా మారుతుంది. దీని వల్ల శ్వాస సమస్యలు కూడా పెరుగుతాయి. ముఖ్యంగా వర్షాకాలంలో. ఇలాంటివాటికి కేవలం మెడిసిన్ వాడడమే కాకుండా పూర్తిగా సమస్యని దూరం చేయాలంటే కొన్ని యోగాసనాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం. ఈ పర్వతాసనం చేయడం వల్ల కూడా జలుబు, దగ్గుని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. ఇందుకోసం ముందుగా సుఖాసనంలో కూర్చోవాలి. ఆ తర్వాత రెండు చేతులని నెమ్మదిగా పైకి లేపాలి. అరచేతులని ఒకదానికొకటిని కలపండి.



ఇప్పుడు రెండింటినీ కలిపి కళ్ళు మూసి దీర్ఘంగా ఊపిరి పీల్చి శ్వాసని వదులుతూ చేతులని విడదీయండి. రోజుకి రెండు, మూడు సార్లు చేయడం వల్ల శ్వాస ప్రక్రియలు సక్రమంగా జరుగుతాయి. ఛాతీలో అంటుకున్న కఫం దూరమై జలుబు, దగ్గు సమస్యలు దూరమవుతాయి. ముందుగా నేలపై యోగా మ్యాట్ వేసి రెండు కాళ్ళని మడిచి నిటారుగా కూర్చోవాలి. ఇప్పుడు మీ కుడి, ఎడమ చేతులని తుంటి ఎముకలపై ఉంచాలి. ఇప్పుడు నడుముని వెనక్కి వంచి తల పైకెత్తి ఆకాశం వైపు చూడాలి. ఈ టైమ్‌లోనే దీర్ఘంగా ఊపిరి పీల్చుకుని రెండు నిమిషాల పాటు అలానే ఉండి వెనక్కి వంగి, తలని పక్కనుండి పక్కకు తిప్పండి. ఈ యోగాసనం కష్టంగా అనిపించినప్పటికీ చాలా మంచిది. కాబట్టి, ప్రతిరోజూ కనీసం రోజుకి రెండు సార్లు చేస్తే దగ్గు, జలుబు తగ్గుతుంది.

# విశ్రాంతి తీసుకున్నా.. నీరసం, అలసట తగ్గట్లేదా..?



దీన్నే మైయాల్జిక్ ఎన్సెఫలోమైలిటిస్ అని కూడా పిలుస్తారు. ఈ సమస్య ఉంటే.. విపరీతమైన అలసట ఉంటుంది. విశ్రాంతి తీసుకున్నా అలసట, నీరసం దూరం కావు. ఈ సమస్య కనీసం ఆరు నెలల పాటు కొనసాగుతుంది. క్రానిక్ ఫెటీగ్ సింద్రోమ్ రావడానికి గల కచ్చితమైన కారణాలను ఇంకా గుర్తించలేదు, అయితే ఇది వైరల్ ఇన్ఫెక్షన్లు, రోగనిరోధక వ్యవస్థ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి వంటి కారణాల వచ్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్రానిక్ ఫెటీగ్ సింద్రోమ్ లక్షణాలు, నివారణ చిట్కాల గురించి ఈ స్టోరీలో చూద్దాం.



లక్షణాలు.. అలసట, బలహీనమైన జ్ఞాపకశక్తి , ఏకాగ్రత తగ్గడం, నిద్ర సరిగ్గా లేకపోవడం, కండరాలు, కీళ్ల నొప్పులు, తలనొప్పి, గొంతు నొప్పి, విస్తరించిన శోషరస కణుపులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు రోజురోజుకూ తీవ్రం అవుతాయి. నివారణ.. సమతుల్య జీవనశైలి, ఒత్తిడి తగ్గించుకోవడం, ప్రశాంతమైన నిద్ర, అధిక శ్రమను నివారించడం వంటి కొన్ని సాధారణ పద్ధతులు క్రానిక్ ఫెటీగ్ సింద్రోమ్‌ను నివారించడానికి సహాయపడతాయి.

పని తగ్గించుకోండి..అధిక శ్రమ కారణంగా.. లక్షణాలు తీవ్రమవుతాయి. సమతుల్య దినచర్యను ఏర్పరచుకోవడం, శారీరక శ్రమ తగ్గించుకోవడం, పనులను విభజించుకోవడం వంటివి చేస్తే.. లక్షణాలు తగ్గుతాయి. అవసరమైనప్పుడు మీ శరీరానికి విశ్రాంతినివ్వండి. లక్షణాలును తగ్గించుకోవడానికి.. ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. స్థిరమైన నిద్ర షెడ్యూల్‌ను మెయింటేన్ చేయండి. నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు ప్రాక్టిస్ చేయండి. ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి క్రానిక్ ఫెటీగ్ సింద్రోమ్ లక్షణాలను తీవ్రతరం చేస్తాయి. మైండ్‌ఫుల్‌నెస్, యోగా, నచ్చిన పనులు చేయడం వంటివి మీ ఒత్తిడిని తగ్గిస్తాయి. సమతుల్య ఆహారం తీసుకోండి.. సమతుల్య ఆహారం మీ ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో సహా పోషకాలు సమృద్ధిగా ఉండే డైట్‌పై దృష్టి పెట్టండి. సరిపడా నీళ్లు తాగండి.. డీ హైడ్రేషన్ అలసట, ఇతర లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుంది. సరైన హైడ్రేషన్ స్థాయిలను నిర్వహించడానికి రోజంతా నీరు పుష్కలంగా త్రాగాలి. కెఫిన్, ఆల్కహాల్‌ను పరిమితం చేయండి. ఎందుకంటే.. ఇవి నిద్రకు భంగం కలిగిస్తాయి, డీహైడ్రేషన్‌కు దారితీస్తాయి. సున్నితమైన వ్యాయామాలు చేయండి.. తీవ్రస్థాయి వ్యాయామాలు.. క్రానిక్ ఫెటీగ్ సింద్రోమ్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి. ఉన్నావారికి.. సున్నితమైన, తక్కువ ప్రభావవంతమైన వ్యాయామాలు ప్రయోజనకరంగా ఉంటాయి. వాకింగ్, స్విమ్మింగ్, స్ట్రెచ్చింగ్ వంటి వ్యాయామాలు.. మేలు చేస్తాయి.



# ప్లేట్‌లెట్ల కౌంట్ పెంచుతాయి..!

ప్లేట్‌లెట్లు తగ్గటం, రక్తం చిక్కపడటం, రక్తస్రావం వంటి చిక్కులకు దారితీస్తుంది. డెంగీ జ్వరం ఉంటే.. ఒళ్లంతా కాలిపోయేంత జ్వరం..కదిలితే ఎముకలు విరిగిపోయేట్టు నొప్పులు..వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. డెంగీ జ్వరం వచ్చిన కొంతమందిలో ప్లేట్‌లెట్లు పడిపోతుంటాయి. రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య పెంచడానికి 5 ఆకులు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. బొప్పాయి ఆకు.. డెంగీ పేషెంట్స్‌లో ప్లేట్‌లెట్ల కౌంట్ పెంచడానికి బొప్పాయి ఆకుల రసం ఎఫెక్టివ్‌గా సహాయపడతాయని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. బొప్పాయి ఆకులతో కషాయం తయారు చేసుకుని.. రోజుకు రెండుసార్లు తాగవచ్చు. బొప్పాయి ఆకు రసం తాగితే.. ప్లేట్‌లెట్స్ వేగంగా పెరగడంతో పాటు.. జ్వరంగా కూడా తగ్గుతుంది.








వేప ఆకులు.. వేపాకుల్లో యాంటి ఇన్ఫ్లమేటరీ, యాంటి హైపర్ గ్లైసెమిక్, యాంటి అల్సర్, యాంటి మలేరియల్, యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్, యాంటి ఆక్సిడెంట్, యాంటి మ్యుటాజెనిక్, యాంటి కార్సినోజెనిక్ గుణాలు ఉంటాయి. ఆల్కలాయిడ్స్, రెసిన్స్, గమ్, ఫ్లోరైడ్, సల్ఫర్, టానిన్స్, ఆయిల్స్, సపోనిన్స్, ఫ్లేవనాయిడ్స్, స్టెరాల్స్, కాల్షియం లాంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. ఇది ప్లేట్‌లెట్స్ కౌంట్ కూడా పెంచుతుంది. డెంగీ పేషెంట్స్ వేప ఆకులను నీటిలో మరిగించి తీసుకుంటే.. మేలు జరుగుతుంది.

జామ ఆకులు.. జామ ఆకులు డెంగీని తగ్గించడానికి.. ఔషధంలా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు మెండుగా ఉంటాయి. ఐదు జామఆకులను రెండు గ్లాసుల నీళ్లలో వేసి సగం అయ్యే వరకు మరిగించండి. అవి గోరువెచ్చగా అయిన తర్వాత.. ఒక స్పూన్ తేనె కలిపి తాగండి. ఇలా రోజుకు రెండు మూడు సార్లు తాగితే.. ప్లేట్‌లెట్ల కౌంట్ పెరుగుతుంది.

నేలవేము.. నేలవేములో డెంగీ నుంచి కోలుకోవడానికి సహాయపడే.. యాంటీవైరల్ గుణాలు ఉంటాయి. ఈ ఆకులు ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. డెంగీ పేషెంట్స్ నేలవేము ఆకుల కషాయాన్ని తీసుకుంటే.. మేలు జరుగుతుంది.

బిరియానీ ఆకు.. డెంగీ పేషెంట్స్ బిరియానీ ఆకును నీటిలో మరిగించి తీసుకుంటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ప్లేట్‌లెట్ల కౌంట్‌ను పెంచుతుంది. అయితే ఎట్టిపరిస్థితుల్లోనూ డాక్టర్ ఇచ్చే మందులను నిర్లక్ష్యం చేయకూడదని గుర్తుంచుకోండి.

# 'తల్లికివందనం'లో వైకాపా వారికే ఎక్కువ లబ్ధి...!?




గత రెండు మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా 'తల్లికివందనం'పైనే చర్చ జరుగుతోంది. సామాన్య ప్రజలతో పాటు, అధికార, అనధికార, రాజకీయవర్గాలు ఈ పథకంపై చర్చించుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల వాగ్దానమైన 'తల్లికివందనం' పథకం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15వేలను వారి తల్లి ఎకౌంట్‌లో వేసింది. ఎవరూ ఊహించని విధంగా ఈ పథకం అమలు కావడం..అన్నివర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. అసలు ప్రభుత్వం ఎలా ఇన్నివేల కోట్లు తెచ్చింది అనే దానిపై రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతుండగా, ప్రజల్లో మాత్రం ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుందనే దానిపై ఆనందంగా చర్చించుకుంటున్నారు. ప్రతిపక్ష వైకాపా మాత్రం 'తల్లికివందనం'పై విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తోంది. అయితే..వారి విమర్శలను పట్టించుకునే నాథుడే లేడు. వాస్తవానికి ఈ పథకం ద్వారా వైకాపాను అభిమానించేవారికే ఎక్కువ లబ్ధి కలిగిందనే సమాచారం వస్తోంది. 'తల్లికివందనం' ద్వారా లబ్ధిపొందిన వారిలో వైకాపా కార్యకర్తలు, వారి సానుభూతిపరులే ఎక్కువ ఉన్నారని టిడిపి వర్గాలు అనధికారికంగా అంటున్నాయి. ఇప్పుడు ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన వారంతా వైకాపాకు ఓటు వేసేవారే..! ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు వైకాపాను గట్టిగా సమర్థిస్తున్నాయి. గత ఎన్నికల్లో కూడా వారంతా వైకాపానే సమర్థించారు. వైకాపా ఘోరంగా ఓడిపోయినా..ఆ పార్టీకి 40శాతం ఓట్లు వచ్చాయంటే..పైన చెప్పిన వర్గాల వల్లే. ఇప్పుడు ఈ వర్గాలకే 'తల్లికివందనం' ద్వారా ఎక్కువ లబ్ధి కలిగిందనే వార్తలు వస్తున్నాయి. వాస్తవానికి 'తల్లికివందనం' పథకాన్ని గతంలో..జగన్ ప్రభుత్వం అమలు చేసిన అమ్మఒడి పథకాన్ని అనుసరించి అమలు చేశారు. గతంలో ఉన్న లబ్దిదారుల లిస్టు తీసుకుని, ఆ లిస్టుల్లో ఉన్నవారందరికీ 'తల్లికివందనం' పథకాన్ని అమలు చేశారు. అప్పట్లో కుటుంబానికి ఒకరికి మాత్రమే ఇస్తే..ఇప్పుడు కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి సొమ్ములు ఇచ్చేశారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు టిడిపి సానుభూతిపరులు, టిడిపి కార్యకర్తలు, మద్దతుదారులను ప్రభుత్వ పథకాల నుంచి బలవంతంగా గెంటేశారు. వైకాపాకు అనుకూలంగా ఉన్నవారు, వైకాపాకు ఓటేస్తారనుకునేవారికే అప్పట్లో జగన్ ప్రభుత్వం సంక్షేమపథకాలను ఇచ్చింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం గతంలో ఉన్నదాన్నే యథాతథంగా అమలు చేసింది. వాళ్లుపెట్టిన నిబంధనలే ఇప్పుడూ పెట్టింది. దాంతో..టిడిపి సానుభూతిపరులకు ఇప్పుడు 'తల్లికివందనం'లో పెద్దగా లబ్ధి చేకూరలేదు. కాగా టిడిపిని సమర్థించే వర్గాలన్నీ...మధ్యతరగతికి, ఎగువమధ్యతరగతికి, ఉన్నత తరగతికి చెందిన వారే ఉంటారు. వీరిలో చాలా మంది ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ధాఖలు చేసి ఉంటారు. కొందరు లోన్ల కోసం, మరి కొందరు వాహనాల కోసం ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టిఉంటారు. దీంతో..వీరందరూ లిస్టులోంచి బయటకు వెళ్లాల్సి వచ్చింది. తమ ప్రభుత్వం ఒక్క రోజే రూ.10వేల కోట్లు పంచిపెట్టినా..తమకు ఏమీ అందలేదనే బాధ కొందరిలో ఉంది. మొత్తం మీద 'తల్లికివందనం' రాష్ట్రంలో సంచలనమే సృష్టించిందని చెప్పాలి. అయితే..వైకాపా సానుభూతిపరులకు ఎక్కువ లబ్ది చేకూరడంతో..వారు వచ్చే ఎన్నికల్లో వైకాపాకు దూరంగా జరుగుతారేమో చూడాలి. అయితే..అది జరిగే అవకాశాలు చాలా స్వల్పం. ఇప్పటికే వైకాపా ఎవడబ్బ సొమ్ము పంచారు..? అది ప్రజల సొమ్ము అంటూ..ప్రచారం చేస్తోంది. ఈ ప్రచారం వల్ల కొందరు లబ్దిదారులు..ఎవరు ఉన్నా ఈ పథకాలు వస్తాయి...? ఓట్లుమాత్రం..మాకు ఇష్టమైన పార్టీకే వేసుకుంటామని చెబుతున్నారు. మొత్తం మీద..రూ.10వేల కోట్లు పంపకం ద్వారా..కూటమి ప్రభుత్వం రాజకీయంగా పెద్దగా లబ్ధి పొందలేదేమోనన్న అనుమానాలు టిడిపిని అభిమానించేవారిలో వ్యక్తం అవుతున్నాయి.

# విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతి

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న నటుడు సుమన్



విజయవాడ: విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటుకు పూనుకు న్నారు. విజయవాడ లేబరు కాలనీ మైదా నంలో డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి మహాగణపతి విగ్రహ ఏర్పాటు కోసం సోమవారం శంకు స్థాపన చేశారు. ఇంతపెద్ద విగ్రహం మట్టితో చేయడం అభినందనీయమని సీనియర్ నటుడు సుమన్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నటుడు సుమన్ మాట్లాడుతూ పర్యావర ణాన్ని పరిరక్షించే విధంగా మట్టితో మహాగణపతిని తయారు చేయడం స్ఫూర్తినీయమన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఎటువంటి విఘ్నాలు తలెత్తకుండా గణేశు ని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఎంపీ కేశినేని శివనాథ్ తనయుడు వెంకట్ మాట్లాడుతూ వినాయక చవితికి అందరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి ప్రతిమలకు పూజ చేయాలన్న స్ఫూర్తిని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డూండీ గణేష్ సేవా సమితి కలిగించిందన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటు చేసి భక్తుల మన్నను పొందామన్నారు.

# పేర్ని నానికి అరెస్ట్ వారంట్



మచిలీపట్నం: మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నానికి మచిలీపట్నం కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. 2019లో తెలుగుదేశం కార్యకర్త చందు, శ్రీహర్షలపై ఏపీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో సాక్షిగా పేర్ని నాని ఉన్నారు. విచారణకు రావాలని పలుమార్లు న్యాయస్థానం ఆదేశించినా.. కోర్టుకు రాకపోవడంతో పేర్ని నానిపై మచిలీపట్నం కోర్టు సీరియస్ అయింది. తదుపరి విచారణకు పేర్ని నానిని హాజరుపరచాలని పోలీసులని ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 19వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది.

# జగన్ అంటే నమ్మకం- చంద్రబాబు అంటే మోసం



విజయవాడ: జగన్ అంటే నమ్మకం-చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్న ప్రభుత్వం చేసిన తప్పుడు వాగ్దానాలు ప్రజలకు తెలిసే విధంగా పుస్తకాన్ని ఏర్పాటు చేశాం అన్నారు. కూటమి సర్కార్ కేవలం వైసీపీ పార్టీని ఇబ్బంది పెట్టడం, వైసీపీ కార్యకర్తలని అరెస్టు చేసే పనిలోనే బిజీగా ఉన్నారని వెల్లంపల్లి అన్నారు. ఇక, కూటమి ప్రభుత్వాన్ని దేని గురించి అయినా ప్రశ్నిస్తే అరెస్టు చేస్తున్నారు అని మాజీ మంత్రి వెల్లంపల్లి పేర్కొన్నారు. ఇక, తల్లికి వందనం అనే పేరుతో రూ. 13 వేల రూపాయలు వేస్తానని చెప్పిన చంద్రబాబు.. ఎంతమంది విద్యార్థులకు తల్లికి వందనం ఇచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుని, ఇప్పుడు అదే ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు.. గతంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేసినప్పుడు.. ఈ రాష్ట్రం శ్రీలంక అయిపోతుంది, అప్పుల్లో కూరుకుపోయిందని తప్పుడు ప్రచారం చేశారు చంద్రబాబు.. మరి ఇప్పుడు ఈ సంవత్సర కాలంలో చంద్రబాబు ఎంత అప్పు చేసాడో ప్రజలు చెప్పాలి వెల్లంపల్లి శ్రీనివాస్ అడిగారు. అయితే, 40 ఏళ్ల ఎక్స్ పీరియన్స్ ఉందని చెప్పుకొని తిరిగే చంద్రబాబు, దేశంలో మోడీ కంట నేనే సీనియర్ అని చెప్పుకునే ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదా అని వైసీపీ నేత వెల్లంపల్లి పేర్కొన్నారు. చంద్రబాబు అంటే పథకాలు అమలు చేయని వ్యక్తి.. ప్రజలు ఎవరికీ పథకాలు కూడా పథకాలు రావు.. ఎంతసేపు రెడ్ బుక్ అని భయపెట్టేలని తిరుగుతున్నారు.. ఎవరు భయపడడానికి సిద్ధంగా లేరు అన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఈ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ చేరి విధంగా కృషి చేస్తామని వెల్లంపల్లి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు.

# స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

**జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్**

**మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు**



ములుగు: స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ఎవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం రచించాలని అనుకుంటున్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలను కుంటున్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# కాకాణి బెయిల్ పిటిషన్ వాయిదా

నెల్లూరు: క్వార్ట్జ్ అక్రమ తరలింపు వ్యవహారం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. నెల్లూరు ఎస్సీ, ఎస్టీ మెజిస్ట్రేట్ కోర్టు విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజాన్ని తవ్వి తరలించారంటూ మైనింగ్ అధికారి బాలాజీ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫిబ్రవరి 16న పొదలకూరు పోలీసులు గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్లను కూడా కేసులో జోడించారు. ఈ కేసులో కాకాణి నాలుగో నిందితుడి (ఏ4)గా ఉన్నారు.

# సిఎం హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు

## సమగ్ర నివేదిక ఇవ్వాలని డిజిపి ఆదేశాలు



**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల పర్యటనలకు తరచూ వాడే హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు వస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆదేశించారు.తాజాగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్.. అమరావతి నుంచి ఆ హెలికాప్టర్‌లోనే తిరుపతి వెళ్లారు. అక్కడి నుంచి కృష్ణపట్నం పోర్టుకు ఇదే హెలికాప్టర్‌లో వెళ్లేలా షెడ్యూల్ ఖరారు చేశారు. అయితే, ఆయన తిరుపతిలో హెలికాప్టర్ ఎక్కిన తర్వాత సాంకేతిక లోపం బయటపడింది. సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనలకు వెళ్తున్నప్పుడు జీఎంఆర్ సంస్థకు చెందిన హెలికాప్టర్‌ను వాడుతుంటారు. అయితే, ఈ హెలికాప్టర్‌తో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అధికార వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో కృష్ణపట్నం పర్యటనను కేంద్ర మంత్రి రద్దు చేసుకున్నారు. తరచూ ఈ హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో హెలికాప్టర్ వినియోగించవచ్చా? లేదా?స్పష్టంగా పేర్కొంటూ ఒక నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

# లేడీ డాన్..గ్యాస్ స్టేషన్ సిబ్బందిపై గన్‌తో గురిపెట్టిన మహిళ



లక్నో: గ్యాస్ స్టేషన్ సిబ్బందితో ఒక కుటుంబం వాగ్వాదానికి దిగింది. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి చెందిన మహిళ గ్యాస్ స్టేషన్ వ్యక్తి ఛాతిపై గన్ గురిపెట్టింది. నీ కుటుంబం గుర్తుపట్టలేనంతగా బుల్లెట్లతో కాల్చేస్తానని బెదిరించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం సాయంత్రం ఒక కుటుంబం కారులో సీఎన్‌జీ రీఫిల్ కోసం గ్యాస్ స్టేషన్‌కు చేరుకున్నది. కాగా, సీఎన్‌జీ ఫిల్ చేస్తున్న సిబ్బంది భద్రత దృష్ట్యా కారులో ఉన్న వారిని బయటకు రావాలని సూచించాడు. అయితే కారు దిగిన ఎహ్‌సాన్ ఖాన్, గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్‌తో వాగ్వాదానికి దిగాడు. మీదకు వెళ్లడంతో ఆ వ్యక్తి చేతితో తోశాడు. ఇది చూసి ఖాన్ కుమార్తె అరిబా ఆగ్రహించింది. వెంటనే కారు వద్దకు వెళ్లి రివాల్వర్ తెచ్చింది. గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్ ఛాతికి గురిపెట్టింది. నీ కుటుంబం నిన్ను గుర్తుపట్టలేనంతగా చాలా బుల్లెట్లతో కాల్చేస్తానని బెదిరించింది. అక్కడున్న వారు జోక్యం చేసుకుని సర్దిచెప్పారు. దీంతో ఆ కుటుంబం కారులో అక్కడి నుంచి వెళ్లిపోయింది. మరోవైపు గ్యాస్ స్టేషన్ సిబ్బంది రజనీష్ కుమార్ ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. ఖాన్ కుటుంబాన్ని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అతడి పేరుతో రిజిస్టర్ అయిన లైసెన్స్ ఉన్న ఆ రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి నమోదు చేస్తున్నారు. కాగా, గ్యాస్ స్టేషన్‌లోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# 30 లక్షల మంది తల్లులకు వందనం ఎగవేత

## సంక్షేమ పతకాలకు కూటమి సర్కార్ తూట్లు

## జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం

## పుస్తకావిష్కరిణలో మల్లాది విష్ణు విమర్శలు



విజయవాడ: చంద్రబాబు అధికారం కోసం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల పేర్లు మార్చారని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ విచ్ఛిన్నం అయిపోయింది. 30 లక్షల మందికి తల్లులకు తల్లికి వందనం ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారని ఘాటు విమర్శలు చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి, వైఎస్సార్ కార్పొరేటర్ విజయవాడలో జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ఏపీలో కూటమి ప్రభుత్వం చేస్తున్న విధ్వంసాలనుఈ పుస్తకంలో వివరించాము. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారు. చంద్రబాబు అధికారం కోసం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల పేర్లు మార్చారు. 30 లక్షల మందికి తల్లులకు తల్లికి వందనం ఎగ్గొట్టారు. వైజాగ్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ లేరని విద్యార్థులు ధర్నా చేసిన సందర్భాలు ఉన్నాయి. చంద్రబాబు 17 వందల కోట్లు పెట్టిన బకాయిలను వైఎస్ జగన్ తీర్చారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం దారుణం. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని అందరు చదవాలి. కరెంటు చార్జీల పేరుతో చంద్రబాబు రూ.15 వేల కోట్లు వసూలు చేస్తున్నారు. బుడమేరుతో ముంపు గురైన ప్రజలకు న్యాయం చేసిన పరిస్థితి లేదు. శాతవాహన కళాశాల ను కబ్జాకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. హిందూ దేవాలయాల మీద తెలుగుదేశం పార్టీకి సంబంధించి వారు దాడి చేస్తున్నారు. సంవత్సరం కాలంలోనే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకత వచ్చింది. లోకేష్ మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. తల్లికి వందనంలో 87 లక్షల మంది తల్లులకు ఇవ్వాలని లెక్కలు ఉన్నాయి. లోకేష్ తనకు తానే సవాల్ విసురుకుంటున్నాడు' అని అన్నారు. డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైఎస్ జగన్ బటన్ నొక్కితే హేళనగా మాట్లాడారు. మీరెందుకు బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లో నగలు జమ చేయడం లేదు. చంద్రబాబు ఎవరికీ మంచి చేసిన విధానం లేదు. చంద్రబాబు మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. వైఎస్ జగన్ స్కూల్ డెవలప్మెంట్ కోసం డబ్బులు కేటాయిస్తే హేళన చేశారు. మీరు.. 13 వేలు తల్లులు ఖాతాలో వేసి మోసం చేశారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టండి. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. చదువుకునే విద్యార్థులు, రైతులు, మహిళలను చంద్రబాబు మోసం చేశాడు' అని తెలిపారు.

# బిజపి కార్యాలయం ముందు ధర్నా చేయండి



హైదరాబాద్: బిజెపి కార్పోరేటర్లు సమస్య పరిష్కారం కోసం వెళ్లి బిజెపి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాపై తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. నిధులను కూడా కిషన్ రెడ్డి వద్ద నిలదీయాలని అన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిపై బీజేపీ చేస్తున్న విమర్శలను మంత్రి ఖండించారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ నేతలు ధర్నా చేయాల్సింది జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు కాదు.. హైదరాబాద్ నగరం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేయాలని మండిపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తెచ్చేందుకు ప్రయత్నించకుండా బీజేపీ నాయకులు రాజకీయ స్టంట్లు వేయడం సరికాదని విమర్శించారు. నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా కేంద్ర ప్రభుత్వం మారిందని, దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వైఫల్యమే కారణమని తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఈ విధమైన రాజకీయాలు చేయడం కన్నా, కిషన్ రెడ్డి ఇంటి ముందు ధర్నా చేస్తే మేము కూడా వస్తాం అని మంత్రి పిలుపునిచ్చారు.

హైదరాబాద్ అభివృద్ధికి అందరం కలిసి నిధులు తీసుకురావాలన్న మంత్రి, ఈ విషయాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు. నగర అభివృద్ధి మా బాధ్యత. రాజకీయాలు దానికి అడ్డుకావద్దు అని హెచ్చరిం చారు.

# హైదరాబాద్‌కు వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు

## విచారణ చేపట్టిన అధికారులు



హైదరాబాద్: జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. లుఫ్తాన్సా ఎల్‌హెచ్ 752 విమానానికి ఈ బెదిరింపు కాల్ రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో పైలట్ ల్యాండ్ చేయలేదు. విమానం తిరిగి జర్మ నీకి ప్రయాణమైంది. కాగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రావాల్సిన విమానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్ విమానాశ్రయానికి వెళ్లింది. దీంతో జర్మనీ పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ సాగిస్తున్నారు. జర్మనీ నుంచి బయలుదేరిన విమానం దాదాపు 8, 9 గంటల తర్వాత శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోవాల్సి ఉంది. విమానంలో ఎక్కువ మంది హైదరాబాద్‌కు చెందిన ప్రయాణీకులు ఉన్నారు. అలాగే ముంబైకు చెందిన వారు కూడా ఉన్నారు. అయితే బాంబు బెదిరింపు కారణంతో లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ విమానానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్‌కు వెళ్లింది. అక్కడ ఎయిర్ పోర్టు అధికారులు పరిశీలించిన తర్వాత బాంబు లేదని తేల్చారు. అదొక ఫేక్ కాల్‌గా గుర్తించారు. అయినా మరో 2, 3 గంటలు విమానాన్ని పూర్తిగా తనిఖీలు చేసిన తర్వాత బయలుదేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విమానాశ్రయంలోనే ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. జర్మనీ నుంచి బయలుదేరిన సుమారు రెండు గంటల ప్రయాణం అనంతరం విమానానికి బాంబు బెదిరింపు కాల్ రావడంతో పైలట్ తిరిగి ఫ్లైట్‌ను ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు. అనంతరం అధికారులు విమానాన్ని ఆధీనంలోకి తీసుకొని భద్రత చర్యలు చేపట్టారు. ఎల్‌హెచ్ 752 విమానం జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టు నుంచి అక్కడి కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2.14 గంటలకు బయలుదేరింది. షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారం అర్ధరాత్రి దాటాక చేరుకోవాల్సి ఉంది. అయితే బాంబు బెదిరింపు కారణంగా విమానాన్ని వెనక్కి మళ్లించారు. హైదరాబాద్‌లో విమానం ల్యాండింగ్‌కు అనుమతి రాకపోవడంతోనే ఫ్లైట్‌ను వెనక్కి మళ్లించినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రయాణికులకు విమానాశ్రయంలోనే వసతి కల్పించినట్లు తెలియవచ్చింది.

# మూడేండ్లలో అన్ని మెడికల్ కళాశాల్లో వసతులు కల్పిస్తాం : రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,:రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి. ఎంత మేర నిధులు కావాలి.. తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐసీసీసీలో సోమవారం ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్

### యువతిపై చేయి చేసుకున్న

# ర్యాపిడో రైడర్

బెంగళూరు: ర్యాపిడో బైక్ డ్రైవర్ ఓ యువతిపై చేయి చేసుకున్న సంఘటన సోమవారం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో చోటుచేసుకుంది. ర్యాపిడో బైక్ రైడర్ ఓ అమ్మాయిపై చేయి చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ర్యాపిడో, ఊబర్, ఓలా వంటి సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో రైడ్ బుక్ చేసుకుని ఈజీగా గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ఎక్కువగా వీటిపైనే ఆధారపడి ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో బెంగళూరులో ఓ యువతి ర్యాపిడో బైక్ రైడ్ బుక్ చేసుకుంది. ఈ క్రమంలో ఆమెకు చేదు అనుభవం ఎదురైంది. ర్యాపిడో బైక్ డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంప్ చేశాడు. దీంతో ఆమె రైడ్‌ను మధ్యలోనే ఆపి కిందకు దిగింది. ర్యాష్ డ్రైవింగ్‌పై అతడిని ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన బైక్ డ్రైవర్.. ఆ యువతిపై చేయి చేసుకున్నాడు. రోడ్డుపైనే యువతి చెంప ఛెళ్లుమనిపించాడు. దీంతో ఆమె ఒక్కసారిగా కింద పడిపోయింది. అక్కడున్న స్థానికులు ఈ తతంగాన్నంతా చూస్తున్నారు తప్పితే ఆపే ప్రయత్నం చేయలేదు. ఈ నెల జూన్ 14న జయనగర్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ ఘటన తాజాగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సంఘటన పై బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే పక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హార్మూజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హార్మూజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్జీ దిగుమతుల్లో సగానికిపైగా హార్మూజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్మూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్-ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం

. మూడింట ఒక వంతు ఎల్ఎన్జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది.

ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది.

దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980-88 వరకు జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి. తాజా యుద్ధం వల్ల ఈ జలసంధి మూసేస్తే పరిస్థితి దారుణంగా ఉండనుంది. ప్రధానంగా భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది.

# ట్రంప్‌ను అంతమొందించే కుట్ర



### ఇరాన్‌పై నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు

జెరూసలెం: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇరాన్ చంపాలని చూస్తున్నదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్ టార్గెట్ ట్రంపేనని, ఆ దేశానికి ప్రథమ శత్రువు అమెరికా అధ్యక్షుడేనని చెప్పారు. అణు ఒప్పందాన్ని రద్దు చేసినందుకే ట్రంప్‌ను లేకుండా చేయాలని ఇరాన్ భావిస్తున్నదని ఆరోపించారు. 2024లో రెండుసార్లు ఆయనను అంతమొందించడానికి ఇరాన్ ప్రయత్నించిందన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ పరస్పర దాడుల నేపథ్యంలో నెతన్యాహూ మాట్లాడుతూ.. ట్రంప్‌ను చంపాలని ఇరాన్ చూస్తున్నది. ఆయనే ఇరాన్‌కు నంబర్‌వన్ శత్రువు. ట్రంప్ నిర్ణయాత్మక నాయకుడు. బలహీనమైన రీతిలో బేరసారాలు చేయడానికి ఆయన ఎప్పుడూ ఇష్టపడరు. ప్రత్యర్థికి లొంగిపోరు. గతంలో జరిగిన నకిలీ అణుఒప్పందాన్ని రద్దుచేసి.. ఖాసిమ్ సులేమానీని మట్టుబెట్టారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధం ఉండకూడదని చాలా స్పష్టంగా చెప్పారు. అంటే వారు యురేనియంను శుద్ధి చేయకూడదు. ఈ నేపథ్యంలో ట్రంప్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ ప్రధాన శత్రువుగా మారారు. అందుకే ఆయనను చంపాలని చూస్తున్నదని చెప్పారు.

ఇజ్రాయెల్‌ను నాశనం చేయాలనే ఉద్దేశంతోనే ఇరాన్ అణు కార్యక్రమాలు చేపడుతున్నదని నెతన్యాహూ అన్నారు. తమ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని చాలావరకు వెనక్కి నెట్టాయని చెప్పారు. ప్రపంచ దేశాలన్నింటికీ ఇరాన్ పెనుముప్పుగా మారుతున్నదని వెల్లడించారు. అందుకే, దాడులు చేయడం తప్ప తమకు మరో అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. ముప్పును సమూలంగా తొలగించేంతవరకు తమ పోరాటం ఆగదని, ఇజ్రాయెల్ తనను తానే కాకుండా ప్రపంచాన్ని కూడా రక్షిస్తున్నదని చెప్పారు. కాగా, తమ దాడుల్లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ కజేమి, ఆయన డిప్యూటీ జనరల్ హసన్ మహాకిక్ చనిపోయారని నెతన్యాహూ వెల్లడించారు. ఐఆర్‌జీసీ నిఘా విభాగానికి చెందిన మరో కీలక అధికారిని కూడా మట్టుబెట్టినట్లు తెలిపారు. ఐడీఎఫ్ వైమానిక దాడుల్లో ఇప్పటికే రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధిపతి కూడా మరణించిన విషయం తెలిసిందే.

# రిపోర్టర్లను బెదిరించిన ఝాన్సీరెడ్డి

### మేం పిలిస్తే తప్ప రావొద్దని హెచ్చరిక..



మహబూబాబాద్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు అధికార పార్టీ నేతలను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. అయితే దీనిపై కవర్ చేసేందుకు వెళ్లిన రిపోర్టులు కవర్ చేస్తుండగా, సదరు నాయకులు మాత్రం ఇదంతా ఎందుకు కవర్ చేస్తున్నారనంటూ ఫైర్ అవుతున్నారు. ఈక్రమంలోనే మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్తగారు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి రెచ్చిపోయారు. రిపోర్టర్లకు ఆమె స్వయంగా కాల్స్ చేసి.. " మా పార్టీ మీటింగ్‌లకు మీరు రావద్దు.. మా పార్టీ కార్యక్రమాలకు మేం పిలిచినప్పుడు మాత్రమే రావాలి. లేకపోతే మా కార్యకర్తలతో కొట్టిస్తాం. పోలీసులతో అరెస్టు చేయిస్తాం" అంటూ హెచ్చరించారు. ఇటీవల పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. వారిని మొహం పట్టుకుని హామీలు ఎప్పుడు అమలు చేస్తారని నిలదీస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు తిరగబడుతున్న దృశ్యాన్ని కవర్ చేస్తున్న నేపథ్యంలో రిపోర్టలకు కాల్స్ చేసి బెదిరింపులకు దిగారు. దీనిపై మీడియా వర్గాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల అధికారిక కార్యక్రమాలను కవర్ చేసేందుకు రిపోర్టర్లకు పూర్తి హక్కు ఉంటుందని.. అలాంటి సమయంలో ప్రెస్ ప్రతినిధులను బెదిరించడమేంటని ప్రశ్నిస్తున్నాయి.

# అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసీలు

### రొమ్యూరు అటవీ సమీపంలో ఉద్రిక్తత వాతావరణం

ములుగు: ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను కూల్చించేందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కర్రలు, కత్తులతో ఆదివాసీలు తిరగబడ్డ సంఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని సోమవారం చోటుచేసుకుంది. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు. కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆదివాసులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. జెసిబికి అడ్డుపడ్డారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఉద్యోగిపై పెట్రోల్ పడింది. సుమారు రెండు గంటల పాటు అటవీ శాఖ అధికారులు, ఆదివాసీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విధి లేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులు వెనుదిరిగారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడికి వచ్చి అడవిని పోడు చేసుకుంటూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు తాము







## ప్రభాస్ ఫ్యాన్స్‌కు పండగ


# రాజాసాబ్ టీజర్ విడుదల

రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాల నుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది.148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను నిర్మించారట.. భారతీయ సినిమా చరిత్రలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు.

# లండన్‌లో జాన్వీ అందాల విందు

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.


# అందాలు ఆరబోస్తున్న కన్నప్ప హీరోయిన్



టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలతో తన కెరీర్ ను ప్రారంభించింది. అందాల భామ ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు.

# మంచులక్ష్మి ఎకిపారేస్తున్న నెటిజన్లు

మోహన్ బాబు ముద్దులు కూతరు మంచు లక్ష్మి గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. హోస్ట్‌గా కెరీర్ తొలినాళ్లలో అదరగొట్టిన మంచు లక్ష్మి ఆ తర్వాత నటిగా మారింది. వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులని మెప్పిస్తుంది. ఇదే క్రమంలో హనీరోజ్ మల యాళ స్టార్ హీరో మోహన్ లాల్ తో కలిసి ఓ సినిమా చేసింది మంచు లక్ష్మి. ఆ సినిమా పేరు మాన్‌స్టర్. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మంచు లక్ష్మి కీలక పాత్ర పోషించింది. అలాగే ఈ సినిమాలో మంచు లక్ష్మి,హనీరోజ్ లెస్బియన్స్ గా నటించారు. అంతే కాదు ఈ సినిమాలో లక్ష్మి మంచు, హనీ రోజ్ డీప్ లిప్ కిస్ కూడా ఉంది. ఈ మూవీ క్లైమాక్స్ సీన్ లో లక్ష్మి మంచు, హనీ రోజ్ లిప్ లాక్ సీన్ ఉండగా, ఇంటిమేట్ సీన్స్ లో ఈ ఇద్దరు రెచ్చిపోయి నటించారు. సినిమా వచ్చి చాలా రోజులే అయినా మరోసారి యూట్యూబ్‌లో ఈ మూవీ సీన్స్ వైరల్ అవుతున్నాయి. ఇక ఇదిలా ఉంటే కరణ్ జోహార్ హోస్ట్ చేస్తూ నిర్మిస్తున్న ఇండియన్ వర్షెన్ ది ట్రైటర్స్ లో మంచు లక్ష్మి కీలక పాత్రలో కనిపిస్తుంది. ఉల్లు ఫ్లాట్ ఫామ్ బోల్డ్ స్టార్స్ కూడా ఇందులో పాల్గొంటున్నారు. అయితే తాజాగా మంచు లక్ష్మి ఎంట్రీకి సంబంధించిన ఎపిసోడ్ స్ట్రీమ్ కాగా, అందులో ఓ కంటెస్టెంట్‌తో మంచు లక్ష్మి గొడవపడింది. రామాయణంలో రాముడు నీటిలో చూస్తూ పైన ఉన్న చేపని విల్లుతో కొట్టాడని వాదనకి దిగింది. దీంతో ఎవరు ఈమె? ఏం మాట్లాడుతుంది అంటూ నార్త్ ఇండియన్స్ మంచు లక్ష్మికి సంబంధించిన క్లిప్పింగ్‌ని సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఈవిడ మహాభారత కథని రామాయణంగా మార్చిందని ట్రోల్ చేస్తున్నారు. ఈ వీడియోలో మంచు లక్ష్మిని చూసిన తెలుగోళ్లు కూడా తెగ తిట్టేస్తున్నారు. ఆ అవతారం ఏంది? ఆ కథేంది? పరువు తీస్తున్నావు కదా అంటూ తిట్టిపోస్తున్నారు.





# పవన్ కల్యాణ్‌కు డైరెక్ట్ చేయాలని ఉంది

టాలీవుడ్ స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో సినిమా చేయాలని చాలా మంది టెక్నీషియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండడం వలన సినిమాల సంఖ్య తగ్గించే అవకాశం ఉంది. గతంలో ఆయన కమిటైన మూడు సినిమాలని ప్రస్తుతం పూర్తి చేసే పనిలో ఉన్నాడు పవన్. ఇటీవలే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తమిళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగానే, ఆడిటోరియం మొత్తమూ ఉర్రూతలూగింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నోసార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలుగులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యాణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభిమానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ఈ చిత్ర విజయంపై మంచి అంచనాలే ఉన్నాయి. గత రాత్రి జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాంకర్ సుమ తో ధనుష్ చేసిన సరదా సంభాషణ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. . ఒకటో తారీఖు కష్టాలు మీకూ ఉంటాయా అని సుమ ప్రశ్నించింది. ధనుష్ బదులిస్తూ నాకు ఎందుకు ఉండవు, పక్కాగా ఉంటాయి. మీరు రూ. 150 సంపాదిస్తే 200 సమస్యలు ఉంటాయి. నేను కోటి సంపాదిస్తే 2 కోట్ల సమస్యలు ఉంటాయి



# న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ



ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,